RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

తెలుగు దినపత్రిక

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | శనివారం, ఏప్రిల్ 4, 2026 | సంపుటి:1 | సంచిక : 4 | పేజీలు: 8 | వెల : రూ.1

GHMC
GREATER HYDERABAD MUNICIPAL CORPORATION

జీహెచ్ఎంసీకి పెరిగిన ఆదాయం



## అమెరికాకు గగనతలానికి గట్టి దెబ్బ

ఇరాన్ దాడుల్లో రెండు ఫైటర్ జెట్లు కూల్చివేత

ఇరాక్‌లో హెలికాప్టర్‌పై దాడి అనుమానం..

పైలట్‌ల కోసం ఉత్కంఠ భరిత గాలింపు

ఒకరిని కాపాడిన అమెరికా.. మరొకరి గమ్యం గందరగోళం

బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌పైనా దాడి జరిగిందా అని అనుమానాలు

పట్టిస్తే బహుమానం.. కాల్చేయాలని పిలుపు ఇచ్చిన ఇరాన్

దుబాయ్: పశ్చిమాసియా యుద్ధంలో అమెరికాకు మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. శుక్రవారం ఒక్కరోజులోనే రెండు అత్యాధునిక యుద్ధ విమానాలను కోల్పోయినట్టు సమాచారం వెలువడింది. ఎఫ్--35, ఎఫ్--15ఇ యుద్ధ విమానాలను తమ గగనతలంలో కూల్చివేసినట్టు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ ప్రకటించింది. ఇదే సమయంలో ఇరాక్‌లో అమెరికా బ్లాక్‌హాక్ హెలికాప్టర్ కూడా కూలినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఎఫ్--35 విమానంలోని పైలట్ ప్రాణాలతో బయటపడే అవకాశం చాలా తక్కువగా ఉందని ఇరాన్ వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు ఎఫ్--15ఇలో ఉన్న పైలట్, గన్నర్ సురక్షితంగా బయటపడ్డట్టు సమాచారం. వీరు ఇరాన్ భూభాగంలో దిగినట్టు వార్తలు రావడంతో వారిని రక్షించేందుకు అమెరికా దళాలు, పట్టుకోవడానికి ఇరాన్ సైన్యం గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. ఇజ్రాయెల్ మీడియా కథనాల ప్రకారం వారిలో ఒకరిని అమెరికా ప్రత్యేక దళాలు సురక్షితంగా బయటకు తరలించాయి. అయితే రెండో వ్యక్తి గమ్యం స్పష్టంగా తెలియడం లేదు. అతను ఇప్పటికే ఇరాన్ బలగాలకు చిక్కినట్టు కొన్ని వర్గాలు చెబుతుండగా, మరికొన్ని కథనాలు ఇంకా రక్షణ చర్యలు కొనసాగుతున్నాయని సూచిస్తున్నాయి. ఇదిలా ఉండగా ఇరాన్ ప్రభుత్వ మీడియా మొదట అతన్ని కనిపించిన వెంటనే కాల్చేయాలని పిలుపునివ్వగా, అనంతరం ప్రాణాలతో పట్టిస్తే బహుమానం ఇస్తామని ప్రకటించడం గమనార్హం. రెస్క్యూ ఆపరేషన్‌లో భాగంగా అమెరికా యుద్ధ విమానాలు,

(మిగతా 2వ పేజీలో)

## ఆరు గ్యారంటీల అమలే లేదు: హరీశ్‌రావు

'ఎక్కడ అమలవుతున్నాయి గ్యారంటీలు?'

కొడంగల్‌కు రా.. చర్చిద్దాం అంటూ సవాల్

రుణమాఫీపై సీఎంను నిలదీసిన హరీశ్‌రావు

ఉద్యోగాలపై తప్పుడు ప్రచారం అంటూ ఆరోపణలు



నారాయణపేట: రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలు ఎక్కడ జరుగుతోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. కల్యాణలక్ష్మి వంటి పథకాలు కూడా సరిగా అమలవడం లేదని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డికి నేరుగా సవాల్ విసురుతూ, కొడంగల్‌కు వచ్చి చర్చించాలన్నారు. పాలమూరు ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ఆరోపించిన హరీశ్‌రావు, సీఎం సొంత నియోజకవర్గంలోనే వందశాతం రుణమాఫీ అమలైందా అని ప్రశ్నించారు. ఈ అంశంపై బహిరంగ చర్చకు సిద్ధమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చామని ప్రచారం చేస్తోందని, కానీ అసెంబ్లీలో అడిగితే కేవలం 16 వేల ఉద్యోగాలే ఇచ్చామని చెప్పిందని ఆరోపించారు. రైతుబంధు, వడ్ల బోనస్ అమలులో కూడా ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ ఓటమిని ప్రస్తావిస్తూ,

(మిగతా 2వ పేజీలో)



ఫీజులపై హైకోర్టు కీలక ఆదేశాలు..

## విద్యార్థుల నుంచే వసూలు చేసుకోండి

ఇంజనీరింగ్ కాలేజీలకు స్పష్టమైన సూచనలు

2026--27 విద్యా సంవత్సరం నుంచి అమలు

ప్రభుత్వం చెల్లిస్తే తిరిగి ఇవ్వాలి

బకాయిలపై సర్కార్‌కు నోటీసులు

కాలేజీల ఆర్థిక ఇబ్బందులపై కోర్టు ఆందోళన

రూ.వేల కోట్ల బకాయిలపై విచారణ కొనసాగింపు

తదుపరి విచారణ ఈనెల 30కు వాయిదా

హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై హైకోర్టు కీలక మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ తదితర అర్హులైన విద్యార్థుల నుంచి ఫీజులను నేరుగా వసూలు చేసుకోవాలని ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలకు

(మిగతా 2వ పేజీలో)

## 2047 నాటికి దక్షిణాసియా టెక్స్‌టైల్ హబ్‌గా తెలంగాణ

అటెక్స్‌కాన్ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి

గ్రీన్ టెక్స్‌టైల్ హబ్‌ల ఏర్పాటు

రాష్ట్రంలో పెట్టుబడిదారులకు ఆహ్వానం..

సంప్రదాయం--ఆధునికత కలయికతో అభివృద్ధి

'మేడిన్ తెలంగాణ' బ్రాండ్‌కు గ్లోబల్ గుర్తింపు

యువత, మహిళలకు శిక్షణపై దృష్టి



హైదరాబాద్: తెలంగాణను 2047 నాటికి దక్షిణాసియాలోనే ప్రముఖ జౌళి కేంద్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పం వ్యక్తం చేశారు. ప్రపంచానికి ఫ్యాషన్ దుస్తులను అందించే కేంద్రంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. జౌళి రంగంలో ముందంజలో నిలిచే నైపుణ్యం, సంకల్పం తెలంగాణకు ఉన్నాయని

(మిగతా 2వ పేజీలో)

## విజయ్ అఫిడవిట్లలో వ్యత్యాసాలు

2 చోట్ల పోటీ.. వివరాల్లో తేడాల కలకలం

పెరంబూర్, తిరుచ్చి నామినేషన్‌లలో భిన్న సమాచారం

క్రిమినల్ కేసుల వివరాల్లో విరుద్ధ ప్రకటనలు వెలుగులోకి

ఒకచోట 'కేసులేవీ లేవు'.. మరొకచోట 2 ఎఫ్ఐఆర్‌లు నమోదు

బ్యాంకు ఖాతాల సంఖ్యలోనూ అసమానతలు

ఎన్నికల ఖర్చు వివరాల్లో స్పష్టత లేని పరిస్థితి

చట్టపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశమన్న నిపుణులు

ఎన్నికల ముందే వివాదంగా మారిన వ్యవహారం





## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌పైనే ఫోకస్: కవిత

పోటీ స్థానంపై ఇంకా స్పష్టత లేదన్న కవిత

సిద్దిపేట, గజ్వేల్ నుంచి పోటీ సంకేతాలు

రేవంత్‌పై ఘాటు విమర్శలు

మహిళా రిజర్వేషన్‌తో కొత్త అవకాశాలు

ప్రైవేట్ పాఠశాలల ఫీజులపై ఆగ్రహం

ఫీజు నియంత్రణ చట్టం తేవాలని డిమాండ్

హైదరాబాద్: వచ్చే ఎన్నికల్లో తమ ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీనేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తమ రాజకీయ పోరాటం

(మిగతా 2వ పేజీలో)

## 'శ్రీరాముడు భాజపా సొత్తా?': పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్

కులం, మతంతోనే మూడోసారి బీజేపీ అధికారంలోకి

రాముడు, హనుమంతుడి పేర్లతో ఓట్లు అడుగుతున్నారని విమర్శ


ఉద్యోగ హామీలు మరిచిన కేంద్రంపై మండిపాటు

ప్రభుత్వరంగ సంస్థల మూసివేతపై ఆందోళన వ్యక్తం

తెలంగాణ పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలన్న డిమాండ్



## ప్రేమించి పెళ్లి చేసుకోకపోవడం నేరం కాదు.. తెలంగాణ హైకోర్టు



వాయిస్ ఆఫ్ ప్రజ

శనివారం, ఏప్రిల్ 4, 2026

# 2047 నాటికి దక్షిణాసియా టెక్స్‌టైల్ హబ్‌గా తెలంగాణ



పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఆసియా జౌళి సదస్సు అటెక్స్‌కాన్--2026ను ప్రారంభించిన సందర్భంగా సీఎం మాట్లాడారు. అత్యుత్తమ విధానాలు, మానవ వనరులతో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే టెక్స్‌టైల్ ఎకోసిస్టమ్‌ను నిర్మిస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ గ్రీన్ టెక్స్‌టైల్ హబ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని ప్రపంచ పెట్టుబడిదారులకు పిలుపునిచ్చిన సీఎం, పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక వసతులు, ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనుమతుల ప్రక్రియను వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో జౌళి రంగానికి చారిత్రక ప్రాధాన్యం ఉందని గుర్తుచేస్తూ, పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, వరంగల్ దుర్రీస్, నారాయణపేట చేనేత వంటి సంప్రదాయ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని పేర్కొన్నారు. అధిక నాణ్యత గల పత్తి ఉత్పత్తిలో కూడా రాష్ట్రం ముందంజలో ఉందని తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ 'మేడిన్ తెలంగాణ' బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. బ్లాక్‌చైన్, ఐఓటీ, కృత్రిమ మేధస్సు వంటి టెక్నాలజీలతో జౌళి రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తామని చెప్పారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జౌళి రంగానికి విజన్--2047లో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. సంప్రదాయ చేనేత కళలను పరిరక్షిస్తూ ఆధునిక సాంకేతికతను జోడించి ప్రపంచ మార్కెట్లలో పోటీపడేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. యువత, ముఖ్యంగా మహిళలకు డిజైన్, కటింగ్, స్టిచింగ్ రంగాల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. టెక్స్‌టైల్ పార్కులు, ఎగుమతి కేంద్రాల ద్వారా పరిశ్రమ అభివృద్ధిని వేగవంతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# అమెరికాకు గగనతలానికి గట్టి దెబ్బ



హెలికాప్టర్లు, డ్రోన్లు ఘటనాస్థలంపై చక్కర్లు కొడుతున్న దృశ్యాలు బయటకు వచ్చాయి. మరోవైపు కూలిన విమానాల శకలాలను ఇరాన్ సైన్యం తరలిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇరాక్‌లో యూహెచ్--60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్ కూడా నేలకూలినట్టు ఇరాన్ ప్రకటించినప్పటికీ దీనిపై అమెరికా నుంచి అధికారిక స్పందన రాలేదు. ఈ ఘటన అమెరికాకు సైనికంగానే కాక ఆర్థికంగానూ భారీ దెబ్బగా భావిస్తున్నారు. ఎఫ్--35, ఎఫ్--15ఇ వంటి ఐదో తరానికి చెందిన యుద్ధ విమానాల ఒక్కదాని విలువ సుమారు 10 కోట్ల డాలర్ల వరకు ఉంటుంది. ఇటీవలే మరో ఎఫ్--35ను కూడా కోల్పోయిన నేపథ్యంలో అమెరికా నష్టాలు పెరుగుతున్నాయి. దక్షిణ ఇరాన్‌లోని పర్వత ప్రాంతాల్లో ఎఫ్--15ఇ కూలినట్టు సమాచారం. సమీప ప్రాంతాల్లో శత్రు పైలట్ కోసం ప్రజలు సహకరించాలని ఇరాన్ ప్రభుత్వం పిలుపునిచ్చింది. ఇదిలా ఉండగా యుద్ధంలో బాలలను కూడా వినియోగిస్తున్నారని అంతర్జాతీయ సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొసాద్ ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకున్నట్టు ఇరాన్ ప్రకటించింది. జోర్డాన్‌లో అమెరికా వైమానిక స్థావరాలపై కూడా డ్రోన్ దాడులు జరిపినట్టు తెలిపింది. అయితే ఈ దాడుల ప్రభావంపై స్పష్టత లేదు. ఇటీవల జరిగిన దాడుల్లో అమెరికా అత్యంత ఖరీదైన రాడార్ వ్యవస్థను కూడా కోల్పోయినట్టు సమాచారం. గల్ఫ్ ప్రాంతాల్లో ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. అబుదాబిలో డ్రోన్ దాడుల్లో భారతీయులు గాయపడటం ఆందోళన కలిగిస్తోంది. అంతేకాక అమెరికా యుద్ధ నౌక జెరాల్డ్ ఫోర్డ్ మళ్లీ యుద్ధ విధుల్లోకి చేరగా, ఫ్రాన్స్‌కు చెందిన నౌక హోర్ముజ్ జలసంధిని దాటడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇరాన్‌లో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిపై దాడులు జరగడంతో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. గల్ఫ్ దేశాల్లోని కీలక బ్రిడ్జిలను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరించింది.

# విజయ్ అఫిడవిట్లలో వ్యత్యాసాలు

### 2 చోట్ల పోటీ.. వివరాల్లో తేడాల కలకలం

- పెరంబూర్, తిరుచ్చి నామినేషన్‌లలో భిన్న సమాచారం
- క్రిమినల్ కేసుల వివరాల్లో విరుద్ధ ప్రకటనలు వెలుగులోకి
- ఒకచోట 'కేసులేవీ లేవు'.. మరొకచోట 2 ఎఫ్ఐఆర్‌లు నమోదు
- బ్యాంకు ఖాతాల సంఖ్యలోనూ అసమానతలు
- ఎన్నికల ఖర్చు వివరాల్లో స్పష్టత లేని పరిస్థితి
- చట్టపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశమన్న నిపుణులు
- ఎన్నికల ముందే వివాదంగా మారిన వ్యవహారం



చెన్నై : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తుండగా, ఆయన సమర్పించిన ఎన్నికల అఫిడవిట్లు వివాదానికి దారి తీస్తున్నాయి. పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ స్థానాల నుంచి నామినేషన్ దాఖలు చేసిన సందర్భంలో సమర్పించిన పత్రాల్లో కీలక వివరాల్లో తేడాలు ఉన్నట్లు వెల్లడైంది. పెండింగ్ క్రిమినల్ కేసులకు సంబంధించిన వివరాల్లో స్పష్టమైన వ్యత్యాసం కనిపించింది. పెరంబూర్ అఫిడవిట్‌లో తనపై ఎలాంటి కేసులు లేవని పేర్కొనగా, తిరుచ్చి ఈస్ట్ నామినేషన్‌లో మాత్రం రెండు ఎఫ్ఐఆర్‌లు ఉన్నట్లు నమోదు చేయడం గమనార్హం. ఇదే అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఇక ఎన్నికల ఖర్చుల కోసం తెరిచిన బ్యాంకు ఖాతాల వివరాల్లోనూ భిన్న సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఒక అఫిడవిట్‌లో ఒక్క ఖాతా మాత్రమే ఉందని, అందులో లక్ష రూపాయలు ఉన్నాయని పేర్కొనగా, మరో అఫిడవిట్‌లో రెండు బ్యాంకు ఖాతాలు ఉన్నట్లు చూపించినట్లు సమాచారం. ఈ తేడాలపై న్యాయ నిపుణులు స్పందిస్తూ, ఎన్నికల అఫిడవిట్‌లో తప్పు సమాచారం ఇవ్వడం లేదా వాస్తవాలను దాచిపెట్టడం ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం తీవ్రమైన ఉల్లంఘనగా పరిగణించబడుతుందని చెబుతున్నారు. దీంతో ఈ వ్యవహారం న్యాయపరమైన పరిశీలనకు దారితీయవచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల వేళ ఇలాంటి అంశాలు బయటపడటం రాజకీయంగా కూడా ప్రభావం చూపే అవకాశముందని విశ్లేషకులు అంటున్నారు.

# జీహెచ్‌ఎంసీకి పెరిగిన ఆదాయం

2025-26 ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ)కు ఆదాయం భారీగా పెరిగింది. మొత్తం రూ.1,172.08 కోట్ల ఆదాయం సమకూరినట్లు జీహెచ్‌ఎంసీ అధికారులు వెల్లడించారు. 2025 మార్చిలోనే 15,536 నిర్మాణాలకు జీహెచ్‌ఎంసీ అనుమతులు మంజూరు చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జీహెచ్‌ఎంసీకి రూ.1,138.44 కోట్ల ఆదాయం వచ్చింది. గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి రూ.34.36 కోట్ల మేర ఆదాయం పెరిగింది. 'బిల్డ్ నౌ' పోర్టల్ ద్వారా జీహెచ్‌ఎంసీ నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లను జారీ చేసింది. క్యూర్ అర్బన్ రీజియన్‌లో రూ.2,558.8 కోట్ల ఆస్తి పన్ను వసూలు కాగా, జీహెచ్‌ఎంసీలో రూ.995.82 కోట్లు, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రూ.100.36 కోట్లు, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో రూ.562.62 కోట్లు వసూలయ్యాయి. మార్చి నెలలో రూ.453 కోట్ల మేర ఆస్తి పన్ను బకాయిలు వసూలు కాగా, మార్చి 31వ తేదీనే రూ.162.94 కోట్లు వసూలయ్యాయి.

# రేవంత్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి.. మార్పు రావాలి: జీవన్‌రెడ్డి



రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన ప్రారంభమై రెండేళ్లు కాకముందే "ఈ ప్రభుత్వం పోవాలి.. మార్పు రావాలి" అనే పరిస్థితి ఏర్పడిందని జీవన్ రెడ్డి విమర్శించారు. గతంలో కేసీఆర్ పాలనపై వ్యతిరేకతతోనే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారని, కానీ ఇప్పుడు అదే తరహా అసంతృప్తి రేవంత్ ప్రభుత్వంపై కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. తన రాజకీయ ఎదుగుదలను అడ్డుకునేందుకే నామినేటెడ్ పదవుల భర్తీలో జాప్యం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేవలం రాజకీయ విమర్శలే తప్ప, పునరుద్ధరణ పనులపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని జీవన్ రెడ్డి మండిపడ్డారు. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీల పునరుద్ధరణకు కేవలం రూ. 500 కోట్లు ఖర్చవుతాయని, కానీ ప్రభుత్వం ఎన్డీఎస్ఏ నివేదికను కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. ప్రాణహిత జలాల వినియోగంలో ప్రభుత్వం విఫలమైందని, బడ్జెట్‌లో కేవలం రూ. 152 కోట్లు కేటాయించడం నిర్లక్ష్యానికి పరాకాష్ఠ అని ధ్వజమెత్తారు. మేడిగడ్డ పునరుద్ధరణ చేపట్టకపోతే 18 లక్షల ఎకరాల సాగుభూమి ఎడారిగా మారుతుందని, హైదరాబాద్ తాగునీటి అవసరాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. భవిష్యత్ రాజకీయ నిర్ణయాలపై స్పందిస్తూ, త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటానని జీవన్ రెడ్డి తెలిపారు. తనపై బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు చూపుతున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపిన ఆయన... మరో రెండు వారాల్లో ఏ పార్టీలో చేరబోతున్నానో అధికారికంగా ప్రకటిస్తానని స్పష్టం చేశారు.

## కేరళలో రేవంత్ రెడ్డి ప్రచారం.. విమర్శలు గుప్పించిన కిషన్ రెడ్డి

ఆరు గ్యారెంటీల విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల ప్రచారం సందర్భంగా గొప్పలు పలికారని, ముమ్ముందు తెలంగాణలోనూ ఇదే తరహా మాటలు చెప్పే ప్రమాదం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇటీవల రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల ప్రచారంలో పాల్గొని, బీజేపీపై విమర్శలు గుప్పించారు. అదే సమయంలో తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో కిషన్ రెడ్డి స్పందిస్తూ, కేరళ ఎన్నికల ప్రచారంలో బీజేపీపై ముఖ్యమంత్రి తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. కానీ రెండున్నరేళ్లు కావొస్తున్నా ఎన్ని హామీలు నెరవేర్చిందో చెప్పాలని నిలదీశారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చి ఏం చేశారని రేవంత్ రెడ్డి కేరళకు వెళ్లి గొప్పలు చెప్పుకుంటున్నారని ప్రశ్నించారు. తెలంగాణ వచ్చాక పదేళ్ల పాటు కేసీఆర్ ప్రజలను మోసం చేస్తే, ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే పని చేస్తున్నారని ఆరోపించారు. బీసీలకు ఏదో చేశామని కాంగ్రెస్ పార్టీ చెబుతోందని, అదేమిటో చెప్పాలని ప్రశ్నించారు. హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు.

# ఆరు గ్యారంటీల అమలే లేదు: హరీశ్‌రావు

అక్కడ ప్రచారం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి కారణంగానే ఆ ఫలితం వచ్చిందని ఎద్దేవా చేశారు. కేరళలో కూడా అదే పరిస్థితి ఎదురవుతుందని వ్యాఖ్యానించారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. ఎక్కువ శాతం పనులు పూర్తయ్యాక మిగిలిన పనులు పూర్తి చేయడంలో జాప్యం జరుగుతోందని అన్నారు. కొత్త ప్రాజెక్టుల పేరిట భారీ ఖర్చులు చేస్తూ, ఇప్పటికే ఉన్న ప్రాజెక్టులను పక్కన పెడుతున్నారని విమర్శించారు. ప్రజల అవసరాలకంటే ఇతర కార్యక్రమాలపై ప్రభుత్వం దృష్టి పెడుతోందని హరీశ్‌రావు ఆరోపించారు.

# ఫీజులపై హైకోర్టు కీలక ఆదేశాలు.. విద్యార్థుల నుంచే వసూలు చేసుకోండి

సూచించింది. అయితే ప్రభుత్వం ఆ మొత్తాన్ని చెల్లించిన వెంటనే విద్యార్థులకు తిరిగి ఇవ్వాలని స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులు 2026--27 విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి వస్తాయని హైకోర్టు వెల్లడించింది. ఇప్పటివరకు పేరుకుపోయిన భారీ బకాయిల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద కాలేజీలకు ప్రభుత్వం నుంచి రూ.వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని కోర్టు గమనించింది. టోకెన్లు జారీ చేసినప్పటికీ నిధుల విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతుందని వ్యాఖ్యానించింది. ఈ పరిస్థితుల వల్ల ఇంజనీరింగ్ కాలేజీల నిర్వహణ తీవ్రంగా దెబ్బతిన్నదని కోర్టు పేర్కొంది. బోధన, బోధనేతర సిబ్బందికి జీతాలు చెల్లించలేని స్థితి ఏర్పడిందని అభిప్రాయపడింది. బకాయిల చెల్లింపులపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ అంశంపై తదుపరి విచారణను ఈనెల 30కు వాయిదా వేసింది. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విద్యాసంస్థలు ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్న నేపథ్యంలో తాత్కాలిక పరిష్కారంగా ఈ ఆదేశాలు జారీ చేసినట్లు హైకోర్టు స్పష్టం చేసింది.

# ప్రేమించి పెళ్లి చేసుకోకపోవడం నేరం కాదు.. తెలంగాణ హైకోర్టు

ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని చెప్పి ఆ తర్వాత నిరాకరించడం మోసం కిందకు రాదని, అది నేరం కాదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ప్రేమ విఫలమైనంత మాత్రాన దాన్ని నేరంగా పరిగణించలేమని, సంబంధం ప్రారంభంలోనే మోసం చేయాలనే దురుద్దేశం ఉన్నట్లు ఆధారాలు ఉంటేనే అది సంబంధిత సెక్షన్ల కిందకు వస్తుందని తేల్చిచెప్పింది. ఈ మేరకు ఓ యువకుడిపై నమోదైన మోసం కేసును కొట్టివేస్తూ కీలక తీర్పు వెలువరించింది. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. పెద్దపల్లి జిల్లాకు చెందిన కె.సంతోష్ అనే యువకుడు తనను ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడంటూ ఓ యువతి 2022లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఐదేళ్ల పాటు ప్రేమించుకున్న తర్వాత పెళ్లి ప్రస్తావన తేగా సంతోష్ నిరాకరించాడని ఆరోపించింది. దీనిపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ సంతోష్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ ఎన్.తుకారాంజీ ఇరుపక్షాల వాదనలు విన్నారు. ఐదేళ్ల పాటు సత్సంబంధాలు కొనసాగిన తర్వాత పెళ్లికి నిరాకరించడాన్ని, ప్రారంభంలోనే మోసపూరిత ఉద్దేశంతో చేసిన వాగ్దానంగా పరిగణించలేమని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. ఇది కేవలం పెళ్లి వాగ్దానాన్ని ఉల్లంఘించడం మాత్రమేనని, మోసం కాదని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులను ఈ సందర్భంగా ఉటంకించారు. ఇలాంటి కేసును కొనసాగించడం చట్టాన్ని దుర్వినియోగం చేయడమేనని వ్యాఖ్యానిస్తూ, సంతోష్‌పై నమోదైన కేసును రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌పైనే ఫోకస్: కవిత

పూర్తిగా కాంగ్రెస్‌పైనే కేంద్రీకృతమై ఉంటుందని తెలిపారు. ఎక్కడి నుంచి పోటీ చేయాలనే విషయంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని చెప్పిన కవిత, సిద్దిపేట లేదా గజ్వేల్ నుంచి పోటీ చేసే అవకాశాలను సూచించారు. మహిళా రిజర్వేషన్ అమలైతే గజ్వేల్ కూడా పరిశీలనలోకి వస్తుందని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంపై సీఎం రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు మధ్య అంతర్గత ఒప్పందం ఉందని ఆరోపిస్తూ రాజకీయంగా విమర్శలు గుప్పించారు. రేవంత్‌రెడ్డి ఇతర రాష్ట్రాల్లో చేసిన ప్రచారంపై కూడా వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర, బిహార్‌లో కాంగ్రెస్ ఓటమిని ప్రస్తావిస్తూ, కేరళలో కూడా అలాంటి పరిస్థితి ఎదురవుతుందని వ్యాఖ్యానించారు. కేరళలో గ్యారంటీల అమలుపై మాట్లాడటం విడ్డూరమని అన్నారు. మహిళా రిజర్వేషన్లు తమ పార్టీకి పెద్ద అవకాశమని పేర్కొన్న కవిత, మహిళా ఓటర్ల మద్దతు కీలకమని అభిప్రాయపడ్డారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించే రాష్ట్రాలకు నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలు భారీగా ఫీజులు పెంచుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసిన కవిత, తల్లిదండ్రులపై ఆర్థిక భారం పెరుగుతోందని అన్నారు. వెంటనే ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# 'శ్రీరాముడు భాజపా సొత్తా?': పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్

మందమర్రి : కులం, మతం, దేవుడి పేర్లను ఉపయోగించుకుని భాజపా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. శ్రీరామచంద్రుడు భాజపా సొత్తా? ఆయన ఆ పార్టీ సభ్యత్వం తీసుకున్నారా? అంటూ ప్రశ్నించారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిలో నిర్వహించిన జిల్లాస్థాయి సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు తదితరులు హాజరయ్యారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకుండా దేవుళ్ల పేర్లు జపం చేస్తూ రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పుడు ఉన్న ఉద్యోగాలను కూడా తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వరంగ సంస్థలను మూసివేస్తూ ప్రజా ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సన్నబియ్యం పథకాన్ని దేశవ్యాప్తంగా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సోనియాగాంధీ ఇచ్చిన తెలంగాణను అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఇక 'ఎస్ఐఆర్' పేరిట ఓట్లను తొలగించేందుకు భాజపా కుట్ర చేస్తోందని ఆరోపిస్తూ, ప్రతి బూత్‌లో పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండె విఠల్, డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, పురాణం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక



# బండారి రాజిరెడ్డి కారిడార్ ఇది ఒక పేరు కాదు, ఒక వ్యవస్థ

## సమాజానికి , తన ప్రాంత ప్రజల కోసం చేసిన సేవ చరిత్రకు నిలువెత్తు స్మారకం

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నాగారం, ఏప్రిల్ 3:-(వాయిస్ టుడే): స్వర్గీయ రాజిరెడ్డి పేదలకు చాలా మంచి పనులు చేశాడని, ఇప్పటికీ కూడా ఆయన ఈ ప్రాంత ప్రజల హృదయాలలో జీవించి ఉన్నాడని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. పదవీకాలం పూర్తి కాగానే ప్రజలు మర్చిపోయే విధంగా ఏ పని చెయ్యకుండా 5 సంవత్సర కాలాన్ని వృధా చేసిన వ్యక్తి కాదని, కాప్రా మునిసిపల్ చైర్మన్ గా, ఉప్పల్ ఎమ్మెల్యే గానే కాకుండా తన రాజకీయ జీవితం మొత్తంలో సామాన్య ప్రజల బాగు కోసం కృషి చేసిన వ్యక్తి బండారి రాజిరెడ్డి అని పేర్కొన్నారు. ఉప్పల్ - నారపల్లి కారిడార్ కు ప్రభుత్వం రాజిరెడ్డి పేరు పెట్టడంపై కొందరు చేస్తున్న విమర్శకులకు ఆయన సమాధానం చెప్పారు. కాప్రాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం ఆయన మీడియా మాట్లాడుతూ ఉదాహరణకు మా జమ్మిగడ్డ ప్రాంతం లోని వివిధ కాలనీలలో పవర్ బోర్లు, రోడ్స్ వేయించారని, 2004 లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జమ్మిగడ్డ లోని దాదాపు అన్ని కాలనీలలో మొత్తం అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరిగాయన్నారు. దానికి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బండారి రాజిరెడ్డియే కారణం అన్నారు. ఆయన కాప్రా మున్సిపాలిటీ చైర్మన్ గా ఉన్నప్పటి నుండి ఈ ప్రాంత ప్రజల సమస్యలు వారికి తెలుసునని వాటి పరిష్కారానికి ఆయన కృషి చేసేవారన్నారు.

ప్రస్తుతం జమ్మిగడ్డ ప్రాంతంలో గవర్నమెంట్ హాస్పిటల్ ఉంది అంటే అది రాజిరెడ్డి కృషి ఫలితమేనన్నారు. దాని ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందో ఈ ఏరియా వాళ్ళను అడిగితే తెలుస్తుందన్నారు. మా ఏరియా నే కాదు ఉప్పల్ లో ఎక్కడైనా సామాన్య ప్రజలను అడిగి చూడండి రాజిరెడ్డి చేసిన పనులను గురించి చెప్తారని, అలాంటి వ్యక్తి కి గౌరవంగా రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప్పల్-నారపల్లి కారిడార్ కి బండారి రాజీ రెడ్డి పేరు పెట్టడంపై రాజకీయం చేయడం సమంజసం కాదన్నారు. కాగ ఒకప్పుడు జమ్మిగడ్డలో వాటర్ ప్రాబ్లెమ్ చాలా ఉండేదని, మా ప్రాబ్లెమ్ చూసి 2005 లో మా బీ జే ఆర్ కాలనీ లో రాజిరెడ్డి పవర్ బోర్ వేసి పైప్ లైన్ ల ద్వారా 8 గల్లీలకు వాటర్ ప్రాబ్లెమ్ లేకుండా స్టాక్ ట్యాంక్ కట్టించారని దాని ద్వారా ఈరోజు వరకు కూడా మా కాలనీలో 8 గల్లీలో నీళ్లు ప్రతిరోజూ ఉదయం , సాయంత్రం పట్టుకుంటారని తెలిపారు. ఇది ఆయన చేసిన ఒక పని మాత్రమే కానీ ఈ పని వల్ల ఈరోజు వరకు కూడా మాకు వాటర్ ప్రాబ్లెమ్ లేదని అన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శికి అభినందనలు



నాగారం, ఏప్రిల్ 3:-(వాయిస్ టుడే): ఎస్ రావు డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాకాల రాజు మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియమితులైన సందర్భంగా పలువురు ఆయనను శుక్రవారం అయన గృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, మేడ్చల్ జిల్లా మాజీ ఏ ఎం సి డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఓర్ల శ్రీధర్ రెడ్డి, జి సత్యనారాయణ, తన్నీరు శ్రీహరి, బి మనోజ్ కుమార్ తదితరులు ఉన్నారు.




## ఘనంగా బోరబండ సైడ్-3లోని డీసెంట్ కాన్సెప్ట్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే సంబరాలు

జూబ్లీహిల్స్ 3 ఏప్రిల్ (వాయిస్ టుడే ): బోరబండ సైడ్-3లో ఉన్న డీసెంట్ కాన్సెప్ట్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా చిన్నారులు గ్రాడ్యుయేషన్ గౌన్లు, క్యాప్స్ ధరించి వేదికపై తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ఆకట్టుకున్నారు. తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై తమ పిల్లల విజయాలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు పాటలు, నృత్యాలు, ప్రసంగాలతో కార్యక్రమాన్ని రంగరించారు. స్కూల్ నిర్వాహకులు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్‌కు ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. చిన్నారులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు స్కూల్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యూసుఫ్‌గూడ బ్రాంచ్ “ఫ్యామిలీ ఫీస్ట్” కార్యక్రమం ఘనంగా నిర్వహణ

జూబ్లీహిల్స్ 3 ఏప్రిల్ (వాయిస్ టుడే) : యూసుఫ్‌గూడ బ్రాంచ్‌లో “ఫ్యామిలీ ఫీస్ట్” కార్యక్రమం గురువారం రోజున అత్యంత ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్‌కు విచ్చేసి, తమ పిల్లలతో కలిసి సంతోషకరమైన సమయాన్ని గడిపారు.లి విద్యార్థులు తల్లిదండ్రుల పాదసేవ చేసి వారి ఆశీర్వాదాలు స్వీకరించడం అందరినీ భావోద్వేగానికి గురి చేసింది.అలాగే తల్లిదండ్రులు వివిధ ఆటలలో పాల్గొని ఉత్సాహంగా గడిపారు. తమ పిల్లలతో కలిసి ఎక్కువ సమయం గడిపి వారికి ఆనందాన్ని పంచి, కుటుంబ బంధాలను మరింత బలపరిచారూ

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నీలావతి మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి సమయం గడపడం, వారి భావాలను అర్థం చేసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ రోజు నిర్వహించిన కార్యక్రమం పిల్లలకు జీవితాంతం గుర్తుండే అనుభవంగా నిలుస్తుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కలిసి పనిచేస్తేనే పిల్లలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న ప్రతి తల్లిదండ్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏజీఎం శివ రామకృష్ణ. ఆర్ఐ హరికృష్ణ , కోఆర్డినేటర్ మురళీ కృష్ణ.,ప్రిన్సిపాల్ నీలావతి , డీన్ రమేష్ , తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బిజెపి నాయకులపై ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు





నాచారం (వాయిస్ టుడే): ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం డివిజన్‌లో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్.వీ.ఎస్.ఎస్ ప్రభాకర్ ఆదేశాల మేరకు, బీజేపీ నాయకులు పోతగాని గోపాల్ గౌడ్ హెచ్‌ఎంటి నగర్ కమాన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు డివిజన్లకు చెందిన సుమారు 12 మంది నాయకులు పాల్గొని, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ధర్నా అనంతరం బీజేపీ నాయకులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. “గోపాల్ అభి క్యా హువా, బీఎల్ఆర్ మర్ గయా” అంటూ నినాదాలు చేస్తూ, ఎమ్మెల్యేను హెచ్చరిస్తూ నియోజకవర్గంలో తిరగనీయమని బెదిరింపులకు దిగినట్లు సమాచారం. ఈ ఘటనపై స్పందించిన నాచారం, హెచ్‌ఎంటి నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు సీనియర్ నాయకులు సాయి జెన్ శేఖర్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్‌కు చేరుకుని, బీజేపీ నాయకులు గోపాల్ గౌడ్ పై ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాయి జెన్ శేఖర్ మాట్లాడుతూ గోపాల్ గౌడ్ పలుమార్లు అకారణంగా గొడవలు సృష్టిస్తూ నాచారం ప్రాంతంలోని ప్రశాంత వాతావరణాన్ని భంగం చేస్తున్నాడని వారు ఆరోపించారు. వెంటనే అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. నాలుగున్నర సంవత్సరాలు ఉప్పల్ ఎమ్మెల్యేగా ఉన్న ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. ఆయన కేవలం రాఘవేంద్ర నగర్ లోని కమిటీ హాల్ ను మాత్రమే నిర్మించడం జరిగిందన్నారు. బిజెపి నాయకుల తీరువల్ల స్థానికంగా రాజకీయ పార్టీ నాయకుల మధ్య విభేదాలు తలెత్తుతున్నాయని ఆరోపించారు. ఫిర్యాదును స్వీకరించిన ఇన్‌స్పెక్టర్ ధనుంజయ గౌడ్, ఈ విషయంపై లీగల్ ఒపీనియన్ తీసుకుని తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఆశు ,కన్నా,ముత్యం రెడ్డి,విఠల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా పలు దేవాలయాల్లో దర్శనం

### కావాడిగుడ చౌరస్తా ఇంచార్జ్ గోల్డ్ స్టార్ ఫ్రెండ్స్ అసోసియేషన్ రమేష్ యాదవ్ గోవింద్ రాజ్ భాస్కర్



హనుమాన్ జయంతి సందర్భంగా కావాడిగుడ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలో ఉన్న హనుమాన్ దేవాలయాలను కావాడిగుడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రమేష్ యాదవ్ సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. భక్తుల సంక్షేమం, ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న. శ్రీకాంత్ కృష్ణ రాము పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దొడ్డి కొమురయ్య జయంతి

నాగారం, ఏప్రిల్ 3:-(వాయిస్ టుడే) తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు, భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తికోసం పోరాడిన నాయకుడు దొడ్డి కొమరయ్య అని పలువురు కొనియాడారు. శుక్రవారం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని పలు పార్టీల నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1927 ఏప్రిల్ 3న జనగామ జిల్లా, దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో జన్మించిన ఆయన పేదవర్గాల వారికోసం ఉద్యమించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, ఐదో డివిజన్ తెలుగుదేశం నాయకులు కొండ జంగారెడ్డి, సత్యనారాయణ కాలనీ ప్రెసిడెంట్ రంగారెడ్డి, జనరల్ సెక్రెటరీ నాగరాజు, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, కౌకుట్ల అనంతరెడ్డి, ముప్పు శ్రీనివాసరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ సాయినాథ్ గౌడ్, అన్నంరాజు శ్రీనివాస్, రామక్కపేట రవీందర్ రెడ్డి, నక్క కిషోర్ గౌడ్, బలరాం శ్రీనివాస్ రెడ్డి కృష్ణ చారి వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## నాగారంలో కొమరయ్య జయంతి వేడుకలు

నాగారం, ఏప్రిల్ 3:-(వాయిస్ టుడే): నాగారం డివిజన్ సత్యనారాయణ కాలనీలో తెలంగాణ సాయుద పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 99వ జయంతి సందర్భంగా కుర్మ సంఘం నేతలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధవరం లక్ష్మీ వేణుగోపాల్, నాగారం డివిజన్ అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్, మాజీ అధ్యక్షులు బుద్ధవరం వేణుగోపాల్, నాగారం డివిజన్ ప్రధాన కార్యదర్శిలు మామిడి జంగారెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, నేతాజీ నగర్ అధ్యక్షులు కుమార్ యాదవ్, కుర్మ సంఘం నేతలు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం

### మందుముల పరమేశ్వర్‌రెడ్డి....

నాగారం, ఏప్రిల్ 3:-(వాయిస్ టుడే) : సీఎం రిలీఫ్ ఫండ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకిటి ఆగం రెడ్డి, బజార్ జగన్నాథ్ గౌడ్, సల్ల ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గడ్డం యాదగిరి, విట్టల్ నాయక్, ప్రకాష్ రెడ్డి, పాసిగంటి నాగరాజు, షరుపుద్దీన్, ఉమా, మంచాల రఘు, రత్నారెడ్డి, రంగుల శేఖర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

వాయిస్
హైదరాబాద్
శనివారం 4 ఏప్రిల్ 2026

## "స్వచ్ఛతే సేవ"పై అవగాహన కార్యక్రమం



శేరిలింగంపల్లి , ఏప్రిల్ 03 (వాయిస్ టుడే ) మాదాపూర్ / శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో "స్వచ్ఛతే సేవ" కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలు పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. "మన కాలనీ శుభ్రంగా ఉంటేనే మన జీవితం ఆరోగ్యంగా ఉంటుంది" అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పరిశుభ్రతను పెంపొందించుకోవాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా అలవాటు చేసుకోవాలని సూచించారు. మన పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజలంతా కలిసి పనిచేస్తే పరిశుభ్రమైన వాతావరణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి కార్తిక్ రాయల (RK) పాల్గొని ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు.



## కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతనంగా నియమితులైన సభ్యులు

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 3(వాయిస్ టుడే ) గౌరవనీయ పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ గారి ఆమోదంతో, గౌరవనీయ డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీకి నూతనంగా నియమితులైన సభ్యులు బాచుపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లిజిల్లా ఉపాధ్యక్షులుగా ముత్యం రెడ్డి, బియ్యని శివ కుమార్; జనరల్ సెక్రటరీలుగా బైరి ప్రశాంత్ గౌడ్, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, గోపాల్ రెడ్డి; సెక్రటరీలుగా పండరి రావు, గణేష్; కార్యనిర్వాహక సభ్యులుగా లక్ష్మి చౌదరి, కరణ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, ప్రజా సమస్యలపై సమిష్టిగా పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంచందర్, హరి కిరణ్ పటేల్, చందు, రాజు చారి, తైలం శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, హన్మి రెడ్డి, సత్తి రెడ్డి, నాగేంద్ర, అనిల్, శైలజ తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన డిసిసి ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్

### శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు వివిధ కాలనీ మరియు బస్తి వాసులు

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 3(వాయిస్ టుడే ) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల నుండి మరియు వివిధ బస్తీల నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు షాపూర్ నగర్ లోని వారి నివాసానికి వచ్చి శ్రీనివాస్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ మరియు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి మరియు పటిష్టతకు కృషి చేస్తూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..



## ప్రజా సంక్షేమం కోసం పనిచేసే నాయకులు మన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ : బిఆర్ఎస్ నాయకులు

### ఆరోగ్య భద్రతనిస్తూ మెరుగైన వైద్యాన్ని అందించేది ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసీ

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 3(వాయిస్ టుడే): అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్న ఇద్దరూ లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన లబ్ధిదారులకు అందజేశారు. ఎల్వోసీ పత్రాల అందజేతలో భాగంగా 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ లబ్ధిదారుడు తోట నాగేశ్వర రావు తండ్రి టీ. రామదాసు కు 1,50,000/- (లక్ష యాభై వేల రూపాయలు) మంజూరు కాగా మరొక లబ్ధిదారుడు 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ కు చెందిన ఎం. నర్సింగ్ రావు తండ్రి ఎం.ఆనంద్ రావుకు 2.00 లక్షలు (రెండు లక్షల రూపాయలు) మంజూరైన ఎల్వోసీ పత్రాలను ఆయా డివిజన్లకు చెందిన నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సుధాకర్, కిషోర్ చారి, నార్లకంటి బాలయ్య, జల్ల లక్ష్మీ నారాయణ, ఎర్వ సాయి కిరణ్ (బంటి), ఎండీ. నసీరుద్దీన్, ఆంజనేయులు, రమణా రెడ్డి, కొత్త నర్సింహా రెడ్డి, కళ్లెం శ్రీనివాస్, రహీం, అల్లావుద్దీన్, డీజే.రమేష్, తిమ్మయ్య, రాంచందర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ సాధించకపోతే.. రాజీనామలకైనా సిద్ధం

## ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్



సికింద్రాబాద్, ఏప్రిల్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రం లో ముదిరాజ్ లు ఎదుర్కొంటున్న సమస్యలు రిజర్వేషన్, ఇతర సమస్యలు పరిష్కరించకపోతే మంత్రి వాకిటి తో సహ తాను రాజీనామకు సిద్ధమని రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్ బొర్ర జాఘనేశ్వర్ ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ లోని బోయిగూడ ముదిరాజ్ సంఘం లో ఏర్పాటు చేసిన రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్ట్ ల సంఘం ఆత్యవసర సమావేశం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సమన్వయ కమిటీ ఆవశ్యకత ఏర్పాటు పై ఉన్న సమస్యలు, ముదిరాజ్ బిసి డి నుంచి ఏ లోకి అనుసరించాల్సిన వ్యూహాలు, కోకాపేట ముదిరాజ్ భవన నిర్మాణానిపై సలహాలు సూచనలు, ముదిరాజ్ జర్నలిస్ట్ లు ఎదుర్కంటున్న సమస్యలు నాలుగు అంశాలపై ఆయన వారితో చర్చించించారు. స్వతంత్రం వచ్చిన నాటి నుండి జాతి కోసం కోట్లాది రూపాయలు ఖర్చుచేసి పనిచేసిన వారున్నా, కులాన్ని తప్పుదోవ పట్టించేందుకు 40 కి పైగా సంఘాలు ఏర్పాటు అయ్యాయన్నారు. మనం ఐక్యమత్యం గా ఉంటే అలాంటి వాటికి చేక్ పెట్టి సమన్వయం చేయాల్సిన ఆవసరం ఎంతైన ఉందన్నారు. అందులో భాగంగానే ఈటెల, కాసాని, బండ ప్రకాష్, మంత్రి వాకిటి అనే నలుగురు నాయకులను ఒకే వేదికపై రప్పించి సర్పంచుల సన్మాన సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మా నేతలకు సంఘాలు లేవు, ఇకపై మిడియా, న్యాయ, మహిళ, విద్య, యువ ఇలా అన్ని విభాగాలతో కలిసి త్వరలో ఏర్పాటు అయ్యే సమన్వయ కమిటీ చేయాలన్నదే మా నిర్ణయమనీ చెప్పారు.

ఇప్పుడున్న సంఘాలూ అలాగే ఉండనివన్ని, అందరిని కలుపుకొనే ముందుకు పోతామన్నారు. కమీటి వేస్తే జాతి కి ప్రయేజనం అనే అంశంగా బావిస్తున్నామని, గతంలోని మన కుల సంఘాల పెద్దలు చేసిన తప్పులు మళ్ళీ మనం చేయవద్దని అభిప్రాయ పడ్డారు. కోకాపేట భవనం స్థలం ఉంది డబ్బులు లేవు, మీరు అందరు సహకరిస్తే సాదించి తీరుతామన్నారు. త్వరలో మంత్రి వాకిటి తో జర్నలిస్టుల సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. కార్పొరేషన్ సహకారం తో నిదులు వచ్చిన వెంటనే కులానికి కేటాయిస్తామనీ, ఎన్ని అటంకాలు ఎదురైన త్వరలో జిల్లాల పర్యటన తప్పక చేస్తానాని చెప్పారు. సంఘం గౌరవ సలహదారు బలరాం ముదిరాజ్ మాట్లాడుతు అధికారం లోకి వచ్చాక ఇద్దరు నేతలు మాట్లాడటం గర్వనీయమన్నారు. గతంలో కులాన్ని రాజకీయం గా ఎన్నో ఇబ్బందులకు గురి చేశారనీ, ఇకపై ఆలా జరుగదని అందుకే మొదట గా జర్నలిస్ట్ ల తోనే చర్చించి సమన్వయ కమీటి పై చర్చించడం అభిందనీయమన్నారు. సుప్రింకోర్టులో తప్పుడు సమాచారం, ఇవ్వడం కారణంగా నే రిజర్వేషన్ లో న్యాయం జరుగలేదన్నారు. కోర్టు లో ఈ ఆంశం లేదు, రాష్ట్ర ప్రభుత్వం చెప్పలనే కోరగా బిసి కమీషన్ పరిదిలోనే ఉంది, మన రిజర్వేషన్ పై కాంగ్రెస్ పార్టీ పై పూర్తి భాధ్యత ఉందన్నారు.

కోకాపేట భవన నిర్మాణం లో అనేక తప్పిదాలు జరిగాయి. వాటిని గుర్తించి సరిచేయాల్సిన ఆవసరం నాయకత్వం పై ఉందన్నారు. కుల జర్నలిస్ట్ ల సమస్యలు అనేకంగా ఉన్నాయని, మిడియా జర్నలిస్ట్ లను ఒకే చోటుగా హబ్ గా ఏర్పాటు చేయాలనీ సూచించారు. రాష్ట్ర అధ్యక్షులు చింతల నిలకంఠం ముదిరాజ్ మాట్లాడుతు సంఘాలు ఎక్కువై కులానికి అగం పట్టిస్తున్నరనీ, మన మిడియా ను వాడుకుని మరిచి పోతున్నరన్నారన్నారు. సమన్వయ కమిటీ లో 6 గురికి చోటు ఇవ్వాలనీ సూచించారు. 1800 మంది సభ్యులు గా ఉన్నామని, మిగత వారు ఇతర సంఘాలతో ఉన్నారన్నారు. ఇక్కడ సమావేశం గతంతో పోల్చుకుంటే మన విజయమని చెప్పారు.ఇతర బిసి కుల మిడియా సంఘం రాజకీయ పార్టీలను నడుపుతుంది. జర్నలిస్ట్ లకు ఇచ్చే విలువ ఇస్తే నాయకులకు వచ్చే విలువ వస్తదనీ సూచించారు. రిజర్వేషన్ పక్రియ పై ముఖ్య నేతలు అంతర్గతంగా చర్చించి నిర్ణయం తీసుకోవడంతో సాధ్యమన్నారు. కోకపేట భవనం టెండర్ పనులలో రాజకీయం జరిగిందనీ, వేం నరెందర్ రెడ్డి తో గతంలో చర్చించామని చెప్పారు.తిరిగి అక్కడ తో ఆగకుండా ముందు కు పోదామన్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయిని శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతు పుట్టగొడుగుల్లా కులం లో కోత్త సంఘాల రిజిస్ట్రేషన్ చేసి, యూట్యూబ్ లలో సోషల్ మిడియా ద్వారా కులాన్ని అపహస్యం చేసి మాట్లాడుతున్నారనీ వాటికి అడ్డుకట్ట వేయాలన్నారు. కామరెడ్డి డిక్లరేషన్ ను సి ఎం తో కలిసి చర్చించి రిజర్వేషన్ నిర్ణయం తీసుకోవాలనీ చెప్పారు. ముదిరాజులతో భారీ బహిరంగ సభ త్వరలో ఏర్పాటు చేయాలని సూచించారు. మిడియాను అదరిస్తే అండగా ఉంటాం. మిడియా యాజమాన్యాలతో సహకారం తీసుకొని ఏదైన ప్రణాళిక రూపోందించాలనీ చెప్పారు. వాసు ముదిరాజ్ మాట్లాడుతు సమన్వయ కమీటి ఏర్పాటుతో పాటు, బిసి డి నుండి ఎ లో మార్చడానికి న్యాయపరమైన చిక్కులు లేకుండా చూడాలనీ, మంత్రి సలహాలతో పాటు కులంలోనే మేదావుల సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు. కుల సంఘ భవనం నిర్మాణం, నిదుల సమీకరణ పకడ్బంది గా ప్రణాళిక రూపోందించాలనీ చెప్పారు. కుల జర్నలిస్ట్ ల సమస్య పట్టించుకునే నాయకులు ఎవరు లేకుండా పోయారన్నారు. కులం పేరుతో యూట్యూబ్ చానల్, డిజిటల్ పేపర్ ఏర్పాటు చేసి నిదులు కేటాయించి నడపాలన్నారు. ప్రేమ్ ముదిరాజ్ మాట్లాడుతు రాబోయే రోజుల్లో కులం ప్రస్థావన పార్టీలలో, జర్నలిస్ట్ లలో రాలేదు.. ఇకపై మన కులానికి అన్నింటిలో ప్రాధన్యత పెంచాలన్నారు.

భవన నిర్మాణం లో అందరిని భాధ్యులను చేయాలని, స్థానిక స్థాయి లో అయా కులాల జర్నలిస్ట్ లకు ప్రాధన్యత ఇచ్చినట్లు మన నేతలు ఇవ్వాలన్నారు. జితేందర్ ముదిరాజ్ మాట్లాడుతు ఆడహక్ కమీటి వేసి సమస్య లు పరిష్కరించాలని చెప్పారు. మల్లేష్ మాట్లాడుతు సమన్వయ కమిటీ లో సమయం ఇచ్చే వారిని గుర్తించి ఆవకాశం ఇవ్వాలనీ బిసి డి కాకుండా ఏఫ్ ఏర్పాటు చేయాలనే విషయం పై ఆలోచన చేయాలన్నారు. 800 కోట్ల విలువైన కోకాపేట భవనంపై మేదావులతో చర్చించి మంచి నిర్ణాయాలు తీసుకోవాలనీ సూచించారు. బిక్షపతి ముదిరాజ్ మాట్లాడుతు జర్నలిస్ట్ ల బాగోగులు చూడకున్న పలకరించే వారు లేరన్నారు. అనేక సంఘాలు కులంలో ఇది మారిపోయి సమన్వయ కమిటీ తో ఇది మారాలన్నారు. స్వామి మాట్లాడుతు సమన్వయ కమిటీ సహకారం తో పేద జర్నలిస్ట్ లకు ఆర్థికంగా అదుకోవాలన్నారు. పాండు ముదిరాజ్ మాట్లాడుతు సమన్వయ కమీటి పై స్పష్టత ఇవ్వాలన్నారు. సుగ్రీవ్ ముదిరాజ్ మాట్లాడుతు సమన్వయ కమీటి ఏర్పాటు అభినందనీయమన్నారు. ఉపాధి ఆవకశాలు కులం కు అందేల చూడాలనీ, జర్నలిస్ట్ ల సమస్య లు ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి, జర్నలిస్టులకు ఆర్థికంగా తొడ్పాటు చేయాలన్నారు. గోనేకుమార్ మాట్లాడుతు గ్రామ స్థాయిలో రిజర్వేషన్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. అబ్బులు ముదిరాజ్ మాట్లాడుతు జర్నలిస్ట్ లకు సంక్షేమ నిధి ఏర్పాటు, కోకపేట స్థలంలో ప్రతి సమావేశం ఏర్పాటు చేయాలనీ సలహాలు ఇచ్చా రు. సమన్వయ కమిటీ ఏర్పాటు కు అన్ని జిల్లాలూ పర్యటించి మేదావుల అలోచన తీసుకొని ముందడుగు వేయాలన్నారు. సత్యం ముదిరాజ్ మాట్లాడుతు అధిక జనాభ అయిన ఐక్యత లేదనీ, మీలాంటి వ్యక్తులు నిక్కచ్చితత్వం తో ఐక్యత సాధ్యమన్నారు. మన జనాబాలో 3 శాతం ఉద్యోగాలు లేవు, జర్నలిస్ట్ లు సమస్యలు చాలా ఉన్నాయనీ చెప్పారు. మందకృష్ణ కుల సంఖ్యబలం చూసే ప్రధాన మంత్రి దిగొచ్చారనీ, మనము బలం చూపాలన్నారు. సైనికుళ్ళాగా మీ వేంటే ఉంటా మనీ చెప్పారు. సమన్వయం ప్రణాళిక బద్దంగా ఉండాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జర్నలిస్టులు పాండు ముదిరాజ్, శివ ముదిరాజ్, సుగ్రీవ్ ముదిరాజ్, అనిల్ కుమార్ ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్ యాటకర్ల, వేంకటేష్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, వాసు ముదిరాజ్, జితేందర్ ముదిరాజ్, బాబు ముదిరాజ్, సత్యం ముదిరాజ్, దినేష్ ముదిరాజ్, స్వామి ముదిరాజ్ అంబర్పేట్ సతీష్ ముదిరాజ్, గోనేల కుమార్ ముదిరాజ్, గణేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## చౌదరిగూడెం గ్రామ బొడ్రాయి మరియు గ్రామ దేవతల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 3(వాయిస్ టుడే): పటాన్చెరువు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపాలిటీ చౌదరిగూడెం గ్రామ బొడ్రాయి మరియు గ్రామ దేవతల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ చౌదరిగూడెం గ్రామ బొడ్రాయి మరియు గ్రామ దేవతల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్, గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు కుమ్మరి కృష్ణ, మద్దూరి పెంటేష్, మద్దూరి కార్తీక్, ఎక్స్ ఎంపీటీసీ బాసెట్టి రాజు, జిన్నారం బీఆర్ఎస్ ప్రెసిడెంట్ నల్తూరి రాజేష్, నాయకులు అశోక్, అనిల్, నిఖిల్, బిట్టు మరియు స్థానికులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**ఓయూ ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ...**

**తార్నాకలో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్..**

సికింద్రాబాద్, ఏప్రిల్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఓయూ ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ హెచ్చరించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణను మరింత పటిష్ట పరచడానికి ఓయూ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ ను ప్రారంభించారు. నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ డ్రైవ్ ను చేపట్టినట్లు ఓయూ ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ చెప్పారు.ఈ డ్రైవ్ వారం రోజుల కొనసాగుతుందని ఆయన తెలిపారు. వాహనాల తనిఖీతో పాటు, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఓయూ ట్రాఫిక్ ఎస్ఐ దుర్గారెడ్డి, ఏఎస్ఐ వెంకట్రావు, జయసుధ, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతులు-సాధించే విజయాలు ఓయూలో గోడపత్రిక విడుదల



సికింద్రాబాద్, ఏప్రిల్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజా గాయకుడు గద్దర్ పై కాల్పులు జరిగి 29 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ప్రశ్నించే గొంతులు-సాధించే విజయాలు అనే అంశంపై సభను నిర్వహిస్తున్నట్లు గద్దర్ ఫౌండేషన్ కార్యదర్శి జి.వి. సూర్యకిరణ్ తెలిపారు. సభను ఈ నెల 6వ తేదీన బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి జి.వి. సూర్యకిరణ్ ముఖ్య అతిథిగా హాజరై పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 6వ తేదీన బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సాయంత్రం 5 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ సభకు విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు, కళాకారులు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పరుశురాం, పలు విద్యార్థి సంఘాల నాయకులు సునీల్ శెట్టి, నామా సైదులు, కొమ్మనబోయిన సైదులు, మాదాసు రాహుల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య కురుమ 99వ జయంతి ఉత్సవాలు

సికింద్రాబాద్/మేడిపల్లి, ఏప్రిల్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): మేడిపల్లి కురుమ యువ చైతన్య సమితి మేడిపల్లి మండల్ అధ్యక్షులు మరాఠీ శివేందర్ కురుమ ఆధ్వర్యంలో ఉప్పల్ డిపో వద్ద తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 99వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాజీ కార్పొరేటర్ కవిడే పోచయ్య కురుమ, కేవైసీఎస్ గౌరవ అధ్యక్షులు గొరిగే నరసింహ కురుమ కేవైసీఎస్ ప్రచార కార్యదర్శి సత్యనారాయణ కురుమలు కార్యవర్గ సబ్యులు కడకంచి కిరణ్ కురుమ పాల్గొన్నారు.తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో దొడ్డి కొమురయ్య ఒక అమర వీరుడు. ఆయన అన్యాయాలకు, జమీందారీ వ్యవస్థకు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి, సాధారణ ప్రజల హక్కుల కోసం తన ప్రాణాలను అర్పించారు. ఆయన త్యాగం, ధైర్యం పోరాట స్ఫూర్తి నేడు యువతకు మార్గదర్శకం.మన సమాజంలో సమానత్వం, న్యాయం, స్వాభిమానం కోసం ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరూ అనుసరించాలి. ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, పేదలు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం మనమంతా కృషి చేయాలి. అదే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కురుమలు కడకంచి కిరణ్ కురుమ, వివిధ కాలనీల కురుమ సంఘము అధ్యక్షులు, కమిటీ సభ్యులు..ఓరిగంటి భాస్కర్ కురుమ, జోగు సోమలింగం కురుమ,జోగు సోమేశ్ కురుమ, నోముల మల్లేష్ కురుమ, నరిగే విజయ్ కురుమ, నకిర్త అమర్నాథ్ కురుమ, జల్లి సిద్ధులు కురుమ, జెట్ట శివశంకర్ కురుమ,బండ సైదులు కురుమ, జర్నలిస్ట్ భూష గణేష్ కురుమ, కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

# 5న యువ జైన మునుల 'మహా శతావధాన్'



హైదరాబాద్, ఏప్రిల్ 03: నగరానికి చెందిన యువ జైన సాధువులు తమ జ్ఞాపక శక్తితో ప్రపంచాన్ని అబ్బుర పరచనున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 200 ప్రశ్నలకు వారు తడుముకోకుండా బదులివ్వనున్నారు. ఈ నెల 5వ తేదీన ఆదివారం హైదరాబాద్, బాగ్ లింగం పల్లి, టీఎస్ఆర్టీసీ కళ్యాణ మండపంలో యువ జైన మునులచే అద్భుతమైన 'మహా శతావధాన్' ప్రదర్శన జైన్ ఇంటర్నేషనల్ విద్యాపీఠ్ ఆధ్వర్యంలో నిర్వహించా బడుతుందని జైన్ ఇంటర్నేషనల్ విద్యాపీఠ్ ట్రస్టీ యోగేష్ గాంధీ వెల్లడించారు. మానవ కళ్యాణ్, యువతకు ప్రేరణ కలిగించేందుకు ఏర్పాటు చేసిన ఈ 'మహా శతావధాన్' కార్యక్రమం ఆదివారం ఉదయం 8.00 నుండి సాయంత్రం వరకు కొనసాగుతుందని, భక్తులకు ఉచిత ప్రవేశం కల్పించామని, యువతీ యువకులతోపాటు ఆధ్యాత్మిక నాయకులు, పారిశ్రామికవేత్తలు, పండితులు, వ్యాపారవేత్తలు, వైద్యులు, ఇంజనీర్లు, న్యాయవాదులు మరియు సమాజంలోని అన్ని రంగాలకు చెందిన ఇతర ప్రముఖులు ఈ అద్భుతమైన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అవధానంలో ప్రావీణ్యం సంపాదించిన యువ జైన మునులు నమీచంద్రసాగర్ జీ, నేమిచంద్రసాగర్ జీ, సుపార్శ్వ చంద్రసాగర్ జి లు ఈ 'మహా శతావధాన్' కార్యక్రమంలో అవధాన ప్రక్రియలో భాగంగా రకరకాల అంశాలపై భక్తులు అడిగిన 200 ప్రశ్నలకు అడిగిన క్రమంలోనే బదులివ్వనున్నారని తెలిపారు. ప్రజలందరూ 'మహా శతావధాన్' ప్రదర్శన లో పాల్గొని విజయవంతం చేయాలనీ యోగేష్ గాంధీ విజ్ఞప్తి చేసారు. హైదరాబాద్, బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో యువ జైన మునులు ఆచార్య నాయచంద్రసాగర్ సూరి జీ శిష్యుడైన మహా శతావధాని అభినందన్‌చంద్రసాగర్ జీ శిష్యులైన నమీ చంద్రసాగర్ జీ, నేమి చంద్రసాగర్ జీ అనే కవల సన్యాసులు, సుపార్శ్వ చంద్రసాగర్ ముని, జైన్ ఇంటర్నేషనల్ విద్యాపీఠ్ ట్రస్టీలు కైలాష్ బండారి, సీఏ విక్రమ్ శ్రీశ్రీమల్, అమిత్ వజవత్, హితేష్ జి ముథ, అంకిత్ చోరాదియా మాట్లాడారు. సుపార్శ్వ చంద్రసాగర్ ముని మాట్లాడుతూ అన్ని ప్రాచీన కళారూపాలలో, ఆధ్యాత్మిక/ అతీంద్రియ శక్తి విషయంలో మన దేశానికే ఏకస్వామ్యం ఉందని, ధ్యాన మార్గంలో ఉన్న వ్యక్తి అద్భుతమైన అతీంద్రియ శక్తులను పొందుతాడని, అటువంటి జ్ఞాపకశక్తి శక్తులలో 'మహా శతావధాన్' ఒకటని, దీనిలో, నిశితమైన ధ్యానం ద్వారా ఒక వ్యక్తి 200 రకాల ప్రశ్నలను లేదా విషయాలను ఒక్కసారి మాత్రమే వింటాడు, కానీ అడిగినప్పుడు వాటన్నింటినీ కాలక్రమానుసారంగా మరియు యాదృచ్ఛికంగా గుర్తుచేసుకోని సమాధానం చెపుతాడని తెలిపారు. కవల సన్యాసులు నమీచంద్రసాగర్ జి, నేమిచంద్రసాగర్ జీ మాట్లాడుతూ సాధువులు శతావధానిగా మారడం అరుదైన విషయమని, ఇందుకోసం కఠోర సాధన అవసరమన్నారు. శతావధానం అనేది మతపరమైనది కాదని, అది ఒక అతీంద్రియ స్మృతి అని, సంగీతం, కళలు హిస్టరీ, సైన్స్, సోషల్, టెక్నాలజీ, పొలిటికల్ తదితర ఏవిషయాలైన భక్తులు అడిగిన ప్రశ్నలకు నిశ్శబ్దం, ధ్యానం, ఏకాగ్రత ద్వారా జ్ఞాపక శక్తిని గుర్తుకు తెచ్చుకొని సమాదానాలు చెపుతామని వారు వెల్లడించారు. ఈ సమావేశంలో జైన్ ఇంటర్నేషనల్ విద్యాపీఠ్ ప్రతినిధులు ఆకాష్ గురూజీ, అక్షత్ జైనం, రిషబ్, అక్షిత్, ఆర్యన్ జైనం, ప్రానం తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్ మెంట్ పథకం రద్దుకు ప్రభుత్వం కుట్ర

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



హైదరాబాద్, ఏప్రిల్ 03: ఫీజు రియంబర్స్మెంట్ పథకం రద్దుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ఆరోపించారు. ఆర్థిక స్థోమత లేని పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలనే ఉద్దేశంతో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య పోరాట ఫలితంగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని తీసుకువచ్చారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కోర్టుకు వెళ్లాయని తెలిపారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించపోతే కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల నుండే పీజులు వసూలు చేసుకోవచ్చు అని హైకోర్టు తీర్పునిచ్చిందన్నారు. హైకోర్టు తీర్పుతో పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజుల రియంబర్స్ మెంట్ నిదుల విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి బీసీ విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆయన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని అమలు చేయకపోతే బీసీ మంత్రులు రాజీనామా చేసి బీసీ విద్యార్థులకు అండగా ఉండాలని ఆయన కోరారు.



## రంగశాయిపేట 42వ డివిజన్‌లో వార్డ్ గ్రామ సభ

వరంగల్ ( వాయిస్ టుడే) ఏప్రిల్ 03 : తెలంగాణ లోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఒక వైపు అభివృద్ధి మరొకవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. శుక్రవారం 42 వడివిజన్ రంగశాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అధ్యక్షతన వార్డు (గ్రామ) సభ సమావేశం జరిగినది. కార్యక్రమంలో గుండు చందన పూర్ణ చందర్ మాట్లాడుతూ 42 వ డివిజన్లో ఇప్పటివరకు 166 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించడం జరిగినదని, ఇంకా కూడా మంజూరు అయ్యేటివి ఉన్నాయని, అంతేకాకుండా 1304 మంది వృద్ధులు, వితంతు, వికలాంగుల పెన్షన్లను అప్రూవల్ చేయించి పెట్టామని త్వరలోనే ప్రభుత్వం వాటిని మంజూరు చేస్తుందని అన్నారు. రాష్ట అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు, మేయర్ గుండు సుధారాణి ల సహకారంతో అభివృద్ధి విషయంలో డివిజన్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు దాదాపు పూర్తి చేయించడం జరిగినదని తెలిపారు. మంత్రి గారి సహకారంతో మిగిలిపోయిన పనులను పూర్తి స్థాయిలో మంజూరు చేయిస్తామని అన్నారు. ఈ వార్డు సభలో డివిజన్ అధికారి మధు, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దామెరకొండ కర్ణాకర్, మజ్జిగ తిరుమల్, కందగట్ల హరిత, స్థానిక పెద్దలు ముత్తినేని రామమూర్తి, బోలుగొద్దు అనిల్, పాలకుర్తి సుమన్, అవునురి కుమార్, విలాసాగరం శ్రీనివాస్, కర్ర కుమార్, జింక రమేష్, పాల రంజిత్, సయ్యద్ బషీర్, మునుకుంట్ల చంద్రమౌళి, వనం వేణు, బండ్ల ప్రవీణ్, కంచ మల్లయ్య, మునుకుట్ల విజయ, చిట్ల హేమలత, కానుగంటి పద్మ, అంబటి రమ, శానిటరీ జవాన్లు అశోక్, ప్రణీత్ లతో పాటు మెప్మా కు చెందిన ఆర్పిలు, ఓ బి లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా ఉద్యోగులు, విద్యుత్ సిబ్బంది మరియు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.





## హెచ్‌ఎఫ్‌ఎం చర్చ్ ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

తొర్రూరు, ఏప్రిల్ 3 వాయిస్ టుడే : ప్రపంచ శాంతిని కోరుతూ నిర్వహించే గుడ్ ఫ్రైడే వేడుకల్లో భాగంగా గూడూరు మండలం బొద్దుగొండ గ్రామంలో హెచ్ఎఫ్ఎంచర్చ్ ఆధ్వర్యంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభువైన యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను ఏడుగురు వక్తల చేత ప్రత్యేక ఉపదేశములు బోధించి ఉన్నారు. భక్తులు అనేకమంది ప్రభు యొక్క త్యాగాన్ని జ్ఞాపకం చేసుకుంటూ ప్రార్థనలు చేశారు . ఈ కార్యక్రమంలో వచ్చిన విశ్వాసులకు పిల్లలకు పానీయాలు, మజ్జిగ, పులిహోర అందించారు. ఎంతో భక్తి శ్రద్ధలతో' ఉపవాసముతో సాయంకాలం నాలుగు గంటల వరకు ఈ గుడ్ ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చర్చ్ సంఘ కాపరి బిషప్ జీవి ఇశ్రాయేలు తెలిపారు. ఈ ఫుడ్ ఫ్రైడే వేడుకల కార్యక్రమంలో ఆయన ముఖ్య వాక్యోపదేశకులుగా ప్రభువు పలికిన మాటలను, మానవాళి రక్షణ కొరకై ఏసు సిలువలో చేసిన త్యాగమును జ్ఞాపకము చేస్తూ సర్వ మానవాళి కొరకే క్రీస్తు ఆ సిలువపై మరణించి ఉన్నాడని సందేశం అందించారు. ఆ ప్రభువును నేడు ఎవరు హృదయంలో స్వీకరించిన వారికి ప్రభువు రక్షణ అనుగ్రహించుటకు ఎల్లవేళలా సిద్ధముగా ఉన్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపదేశకులుగా పాస్టర్అమ్మ జి.సునీత ఇశ్రాయేలు, ఎం ప్రణయ్, కె రాంబాబు, జి శిల్ప, కే స్వప్న,ఎం.స్రవంతి పాల్గొన్నారు మరియు సంఘ బోర్డ్ మెంబర్స్ గా జి కరుణాకర్, ఎం సర్దార్, పి జాన్ విక్టర్, ఎస్. ఆజాద్, ఆర్. బాలు, పి. మల్లయ్య, పూర్ణచందర్, వెంకటి, సంఘ విశ్వాసులు ,సండే స్కూల్ పిల్లలు , తదితరులు పాల్గొన్నారు.





## శివాజీ మహారాజ్ చూపిన మార్గం యువతకు ప్రేరణగా నిలుస్తుంది

**–శివాజీ సేనా ప్రతినిధి రావుల నరేష్..**

**–రంగశాపేటలో శివాజీ మహారాజ్ వర్ధంతి.**

వరంగల్ ( వాయిస్ టుడే ) ఏప్రిల్ 03 : శివాజీ మహారాజ్ చూపిన మార్గం యువతకు ప్రేరణగా నిలుస్తుందని శివాజీ సేనా ప్రతినిధి రావుల నరేష్ అన్నారు. మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, ధైర్యసాహసాలకు ప్రతీక అయిన చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని శుక్రవారం దేశవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అందులో భాగంగా వరంగల్ నగరంలోని రంగశాయిపేటలో ఆరెకటిక సంఘం, రంగశాయి పేట యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూల మాలలు వేసినివాళులు అర్పించారు. ఈ సందర్బంగా రావుల్కార్ నరేష్ మాట్లాడుతూ.. 1680లో ఏప్రిల్ 3 నా పరమపదించిన శివాజీ మహారాజ్ సేవలను స్మరించుకుంటున్నామని అన్నారు. మహారాష్ట్రలోని రాయగఢ్ కోటలో ఉన్న ఆయన సమాధి వద్ద రాజకీయాలకు పార్టీలకు అతీతంగా దేశం భక్తులు అంతా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యం, నాయకత్వం ప్రతి భారతీయుడికి ఆదర్శమని పేర్కొన్నారు. స్వరాజ్యం సాధన కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు శివాజీ మహారాజ్ జీవితం, విలువలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎలా బ్రతుకాలో తండ్రి నేర్పితే ఎలా మరణించాలో కొడుకు శంబాజీ నేర్పించి భారతీయ సంస్కృతి, వారసాత్వన్ని నాశనం కాకుండా అడ్డుపడిన యోధులకు దేశం ఎప్పుడు రుణ పడే ఉంటుందని అన్నారు. త్వరలోనే శివాజీ, శంబాజీ మహారాజ్ ల విగ్రహాలను ప్రతిష్టించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో రావుల నవీన్,కొట్టె వినయ్ కుమార్, రావుల సురేష్, మండల మొగిలి, దేవులపల్లి శ్రీనాథ్, కర్నె రవీందర్, బక్కి రంజిత్, ఆరె కార్తీక్, రావుల మహేష్, శివగణేష్, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కూడా తల్లి లాంటిదే

### -- బండి రమేష్

కూకట్ పల్లి; ఏప్రిల్ 3(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కీలక సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్ భావోద్వేగపూర్వకంగా మాట్లాడుతూ "పార్టీ మనకు తల్లి లాంటిది... పార్టీ కంటే ఎవరూ పెద్దవారు కారు. పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తే వ్యక్తిగత అభివృద్ధి సహజంగానే వస్తుంది" అని స్పష్టం చేశారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి వివిధ స్థాయిల్లో పదవులు పొందిన 11 మంది నాయకులు హాజరయ్యారు. సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్తగా బాధ్యతలు పొందిన వారికి శాలువాలతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. వారికి పార్టీ పట్ల మరింత బాధ్యతతో పని చేయాలని సూచించారు. పదవుల కేటాయింపుపై కీలక వ్యాఖ్యలు రమేష్ వివరించారు. కులం, మతం, సీనియారిటీ మాత్రమే కాదు, సిన్సియారిటీ, హానెస్టీ, పార్టీ పట్ల నిబద్ధత ఇవన్నీ పరిగణలోకి తీసుకుని పదవులు ఇవ్వనునట్లు తెలిపారు.

కష్టకాలంలో నిలిచినవారికి గుర్తింపు, పార్టీ క్లిష్ట సమయంలో కూడా వెనుకడుగు వేయకుండా అధికార పక్షానికి ఎదురు నిలిచి కేసులు ఎదుర్కొంటూ పోరాటం చేసిన నాయకులను "పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది" అని స్పష్టం చేశారు. భవిష్యత్తుపై ధైర్యవంతమైన "మన నాయకుల పనితీరు ఇదే విధంగా కొనసాగితే రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో అన్ని డివిజన్లలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశార. పార్టీ పట్ల నిబద్ధత, కష్టకాలంలో చేసిన సేవలు, నిజాయితీతో కూడిన నాయకత్వం ఉంటేనే పార్టీ బలపడుతుందని బండి రమేష్ మరోసారి స్పష్టం చేశారు. కూకట్ పల్లి కాంగ్రెస్‌లో కొత్త ఉత్సాహం, ఐక్యత స్పష్టంగా కనిపిస్తున్న ఈ సమావేశం పార్టీ భవిష్యత్తుకు బలమైన సంకేతంగా నిలిచింది.



## ఎర్రకుంట హిందూ స్మశాన వాటిక నూతన కమిటీ

### అధ్యక్షులు.. శ్రీముర్తి నాగరాజు

నాచారం (వాయిస్ టుడే):నాచారం డివిజన్ ఎర్రకుంట హిందూ స్మశాన వాటిక నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఎర్రకుంట బస్తీ పెద్దమనుషులు, పూర్వ హిందూ స్మశాన వాటిక కమిటీ సభ్యులు, బస్తీ ప్రజల సమక్షంలో ఈ యొక్క ఎన్నికలు నిర్వహించారు.

ఎన్నికైన వారు : అధ్యక్షులు : శ్రీముర్తి నాగరాజు, ప్రధాన కార్యదర్శి :– కార్తీక్ ఎడ్ల, కోశాధికారి : కొమ్మ గళ్ళ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు :ఐలేని మహేష్, జంగం నర్సింగరావు, బొడ్డు శివకుమార్ ,ఎం . విష్ణు. కార్యదర్శులు :బండెల మనోజ్ కుమార్,సిహెచ్ బాలరాజు, కర్రే హరిబాబు, పెరిక నాగరాజు. ఆర్గనైజింగ్ సెక్రటరీ :శారద తాడెం.

ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ :– జంగం పరశురాం, సిహెచ్ బిక్షపతి, ఎం పూర్ణచంద్రరావు, ఐలేని రాకేష్ ,కే శ్రావణ్, జవాజి హరీష్, మనీ సందీప్ కొలిపాక.



## వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

హైదరాబాద్, ఏప్రిల్ 3 : వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సంస్థ స్టేట్ చైర్మన్ తెలంగాణ మట్ట నాగరాజు ఆధ్వర్యంలో గాంధీ ఆసుపత్రి ఎంసి హెచ్ బిల్డింగ్ వద్ద సంస్థ నేషనల్ ఫౌండర్ చైర్మన్ డా ఎస్ రామానుజ స్వామి హైదరాబాద్ విచ్చేసిన సందర్భంగా పేదలకు బ్రేడ్ పాకెట్స్, బన్స్ , బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న జిల్లా నాయకులకు, సభ్యులకు గుర్తింపు కార్డులు సర్టిఫికెట్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తమ సంస్థ వినియోగదారుల హక్కులను కాపాడటానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు.

**అవసరమైన వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ..**

పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. చక్కటి కార్యక్రమాలు తెలంగాణ చైర్మన్ మట్ట నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. మట్ట నాగరాజు మాట్లాడుతూ.. ఇటీవల బ్లైండ్ హాస్టల్లో వారికి పోషకాహారాన్ని పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. నేషనల్ చైర్మన్ ఫౌండర్ డాక్టర్ ఎస్ రామానుజ స్వామి పిలుపు మేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ వైస్ చైర్మన్ లక్ష్మి నారాయణ, కామరాజు, విజయ్ రెడ్డి , ఆసుపత్రి సిబ్బంది అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
శనివారం 4 ఏప్రిల్ 2026

# గన్నవరంలో సి-డాక్ (C-DAC) కేంద్రం ఏర్పాటుకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముమ్మర ప్రయత్నాలు

కృష్ణా జిల్లా-గన్నవరం (వాయిస్ టుడే): గన్నవరం నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గత మూడు నెలలుగా ఆయన నిరంతర కృషి చేస్తూ, సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సి-డాక్) కేంద్రాన్ని గన్నవరంలో ఏర్పాటు చేయాలనే దిశగా చర్యలను ముమ్మరం చేశారు. మూడు నెలల క్రితం సి-డాక్ బృందాన్ని స్వయంగా కలిసి గన్నవరానికి ఆహ్వానించిన ఎమ్మెల్యే, ఈ ప్రతిపాదనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లతో ప్రాథమిక చర్చలు జరిపారు. ఇప్పటికే 12 రాష్ట్రాల్లో ఉన్న సి డాక్ , ఆంధ్రప్రదేశ్ లో తన 13 వ కేంద్రాన్ని గన్నవరం లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా, కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.200 కోట్ల నిధులను కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే విన్నపం మేరకు గన్నవరానికి వచ్చిన ప్రతినిధి బృందం, స్థానికంగా



అందుబాటులో ఉన్న స్థలాలు మరియు మౌలిక సదుపాయాలను పరిశీలించి, సి-డాక్ కేంద్రం ఏర్పాటుకు ఈ ప్రాంతం అనుకూలంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం విజయవాడలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సి-డాక్ ప్రతినిధి బృందం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును కలిసింది. దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో ప్రాజెక్టు రూపకల్పనపై లోతైన చర్చలు జరిగాయి. గన్నవరంలో హై-పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సైబర్ సెక్యూరిటీ, అధునాతన ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పరిశోధనలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ కేంద్రం ద్వారా ఐటీ, డేటా సైన్స్ వంటి రంగాల్లో అత్యున్నత స్థాయి అవకాశాలు కల్పించడంతో పాటు, స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలతో భాగస్వామ్యం కుదుర్చుకుని ఏఐ, విఎల్ఎస్ఐ వంటి విభాగాల్లో శిక్షణ అందించాలని ఎమ్మెల్యే ప్రతిపాదించారు. డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలకు అనుగుణంగా గన్నవరాన్ని అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తన పూర్తి మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే వెంకట్రావు స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లతో మరోసారి చర్చించి, సి-డాక్ ఏర్పాటు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తానని తెలిపారు.



## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

**మహనీయులకు గుర్తింపును ఇచ్చి ఘనత కేసీఆర్ దే..**

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి**

హనుమకొండ (వాయిస్ టుడే) : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినికాంత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు,దొరల పెత్తందారీ విధానానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన బహుజన వీరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. తెలంగాణ ప్రజలను చైతన్య పరిచి బాంచెన్ దొరా నీ కాళ్లు మొక్కుతా అన్న బడుగు జీవుల చేత ఆయుధాలు పట్టించిన ధీరుడు అని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు వెట్టిచాకిరి రద్దు కోసం పన్నులకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. కొమురయ్య బలిదానం తెలంగాణ సాయుధ పోరాటానికి పురుడు పోసిందని వివరించారు. తెలంగాణ కోసం పోరాడిన మహనీయులకు గుర్తింపును ఇచ్చి వారి జయంతులను,వర్ధంతులను అధికారికంగా నిర్వహించిన ఘనత కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నం మధు,మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీ నారాయణ,మేకల బాబు రావు,డివిజన్ అధ్యక్షులు పున్నం చందర్, కోటేశ్వర్ రావు,సదాంత్,కుమ్మరి కోటి లింగం, నాయకులు రఘు, ఉదిత్, శ్రీనాథ్, రాజు యాదవ్, మహమూద్, సారిక, రామ్మూర్తి, బిక్షపతి, శ్రీధర్, మహేందర్, సాంబయ్య,వినీల్ రావు పాల్గొన్నారు.




## విద్యార్థినీలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుమార్తె డాక్టర్ గోదా విష్ణురెడ్డి**

**నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు,మందులు పంపిణీ**

హనుమకొండ (వాయిస్ టుడే) : నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థినీలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుమార్తె డాక్టర్ నాయిని శ్రీగోదా విష్ణురెడ్డి సూచించారు. శుక్రవారం నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పింగిలి మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినీలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుమారుడు నాయిని విశాల్ రెడ్డి స్మారకార్థం ఏర్పాటు చేసిన ఈ ట్రస్ట్ ద్వారా సామాజిక సేవ కార్యక్రమాని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయిని శ్రీగోదా విష్ణురెడ్డి మాట్లాడుతూ చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యమని చెప్పారు. సమయానికి పరీక్షలు చేయించుకోవడం ద్వారా పెద్ద వ్యాధులను నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినీలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.



## కానిస్టేబుల్ భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**కుటుంబసభ్యులకు పరామర్శ**

హనుమకొండ,వాయిస్ టుడే: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన ఏఆర్ పోలీస్ కానిస్టేబుల్ అంకేశ్వరపు రమాదేవి అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి కానిస్టేబుల్ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భవిష్యత్తులో కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటానని,ప్రభుత్వం తరుపున రావలసిన ప్రయోజనాలను అందేవిధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మృతిచెందిన కానిస్టేబుల్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో కార్పొరేటర్ జన్ను షీబా అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## జోసఫ్ తంబి ఆలయంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

గన్నవరం-కృష్ణా జిల్లా(వాయిస్ టుడే): ఉంగుటూరు మండలం పెద్దఅవుటపల్లి గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బ్రదర్ జోసఫ్ తంబి ఆర్. సి. యం చర్చి నందు గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు . మధ్యాహ్నం 1గంటలకు శిలువ మార్గం, సెయింట్ జార్జ్ స్కూలు నుండి ప్రారంభించారు. యూత్ వారు శిలువ పాటుల స్థలాలను నాటక రూపంలో ప్రదర్శించారు. అనంతరం, కలావేదిక నందు, సాంగ్యాలను కొనియాడారు. ఒకటి వ్యాఖ్య పరిచర్య, రెండు శిలువ ఆరాధన, మూడు దివ్యసత్రుసాధం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రెవ. ఫాదర్ ప్రవీణ్ గోపు తన సందేశాన్ని ఇస్తూ మానవాళి పాప విమోచనం కోసం ఏసుక్రీస్తు తన ప్రాణాన్ని త్యాగం చేశారన్నారు. ప్రేమ, త్యాగం, విశ్వాసం తదితర సుగుణాలను ప్రపంచ మానవాళికి పరిచయం చేసిన ఏసుక్రీస్తు బోధనలు ఈనాటికీ అనుసరణీయమని తెలిపారు. క్రీస్తు సిలువ పాటుల సారాంశం దైవప్రేమ మరియు క్రీస్తు విధేయత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుణ్య క్షేత్రం రెక్టర్ ఫాదర్ జోసెఫ్ పాలడుగు, ఫాదర్ అభిలాష్ గోపు ఽ పుణ్యక్షేత్రం గురువులు, కన్యాస్త్రీలు, వేలమంది విశ్వాసులు పాల్గొన్నారు.

## గౌరారంలో హనుమాన్ జయంతి సందర్భంగా రథోత్సవ కార్యక్రమం, కుస్తీ పోటీల నిర్వహణ



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 3 (వాయిస్ టుడే) : కామారెడ్డి జిల్లా, పిట్లం మండలం గౌరారం గ్రామంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని రథోత్సవం, కుస్తీ పోటీలు, భక్తిగీతాలు, ప్రవచన కార్యక్రమాలను హనుమాన్ మందిరం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను గ్రామ సర్పంచ్ లోకినేని హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించగా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ వేడుకల్లో గ్రామ కమిటీ పెద్దలు జె. శంకర్, మాజీ సర్పంచ్ అనసూయ, శంకర్, ఎస్. రాములు, డి. సాయిలు, ఉప సర్పంచ్ హనుమాన్లు, సంతు, కొండ్రవిటల్, కుమ్మరి రాజు, రేంజర్ రా సాయిలు, కుమార్, రమేష్, కుమ్మరి రాజు రేంజర్ల మైసూరు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. భక్తి వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలు గ్రామంలో విశేషంగా ఆకట్టుకున్నాయి.



## లిగన్నవరంలో 'మానవత' చలివేంద్రాలు ప్రారంభించిన సిఐ. బివి. శివప్రసాద్

కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం గన్నవరం గాంధీ చౌక్ సెంటర్లోనూ, వెంకటేశ్వర థియేటర్ సమీపంలోనూ ఏర్పాటు చేసిన చలివేంద్రాలను గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.వి శివప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గన్నవరం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మడుపల్లి బాలకృష్ణమూర్తి సిఐని సత్కరించారు. అనంతరం మజ్జిగ వితరణ కార్యక్రమం నిర్వహించారు. లక్నో ఎయిర్పోర్ట్ మాజీ డైరెక్టర్ ముక్కామల సుబ్బారావు దంపతుల దాతృత్వంతో మజ్జిగ వితరణ చేపట్టారు. ఈ వేసవికాలమంతా రెండు చోట్లా ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్విరామంగా చల్లటి తాగునీరు అందుబాటులో ఉంటుంది. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలక్రిష్ణమూర్తితోపాటు, కన్వీనర్ కర్ర వరప్రసాద్, అధ్యక్షుడు వీసం ప్రసాదరావు, కార్యదర్శి వివి కృష్ణమోహన్, కోశాధికారి పొట్లూరి రామకృష్ణారావు, కమిటీ సభ్యులు గన్నే వెంకట్రావు, ఎస్ డి లాల్, వడ్లమూడి వెంకటేశ్వరరావు, వడ్లమూడి చంద్రశేఖర రావు, మోటమర్రి శేఖర్, ఎస్ ఏ వల్లి శివప్రసాద్ రెడ్డి, సంజీవరెడ్డి తదితర మానవతా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మాసాయిపేట గ్రామ సర్పంచ్ దుర్గం లహరిక ఆత్మహత్య

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఏప్రిల్ 03: నిర్మల్ జిల్లా కడెం మండలం మాసాయిపేట గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. మాసాయిపేట గ్రామానికి చెందిన సర్పంచ్ దుర్గం లహరిక గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే కారులో ఖానాపూర్ ఆసుపత్రికి.తరలిస్తుండగా మాంగ్గమధ్యంలో ఆగి ఉన్న నాగళ్లకు ఢీకొని మరో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో ఆసుపత్రికి చేరుకున్నారు వైద్యులు పరీక్షలు నిర్వహించి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.








## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ హరీష్ రావు దిష్టిబొమ్మల దగ్ధం

పాల్వంచ ఏప్రిల్ 3 (వాయిస్ టుడే): పాల్వంచ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు పాల్వంచ అంబేద్కర్ సెంటర్ వద్ద తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారం, రాజకీయ కుట్రలను ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్ (కల్వకుంట్ల తారక రామారావు) మరియు హరీష్ రావు దిష్టిబొమ్మలను దగ్ధం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పాల్వంచ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేస్తున్న నాయకులపై దుష్ప్రచారం చేయడం రాజకీయ దివాళా చర్య అని పేర్కొన్నారు. పొంగులేటి శ్రీనివాస రెడ్డి రాజకీయాల్లో ఉన్నంత కాలం బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ లో అధికారం లోకి రానివ్వడనే దుగ్ధతో పొంగులేటి శ్రీనివాస రెడ్డి ని టార్గెట్ చేసి తద్వారా రేవంత్ రెడ్డి కి అండగా వున్న శ్రీనివాస రెడ్డి ని బలహీన పర్చాలని మరియు ప్రజా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను చూసి భయపడుతున్న ప్రతిపక్ష నాయకులు అసత్య ఆరోపణలకు దిగుతున్నారని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, ఇటువంటి రాజకీయ కుట్రలను తీవ్రంగా ఖండిస్తూనే ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్వాల శ్రీనివాస రావు,కాల్వ భాస్కర్, బిఎస్ రావు, బట్టు మురళి నాయక్, కొండం వెంకన్న, బానోత్ రాము నాయక్,భువన సుందర రెడ్డి,గుండు రవి, బట్టు లక్ష్మణ్, ఆవుల మధు,భూక్యా గిరి ప్రసాద్, కట్టప్ప, కాపా శ్రీను,అశోక్, శోభన్ బాబు , పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

## ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి(వాయిస్ టుడే) ఏప్రిల్ 03 : నిర్మల్ జిల్లా –: ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈనెల 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర పర్యటన సందర్భంగా ఆయన, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ రాష్ట్ర ఉర్దూ ఆకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ లతో కలిసి బాసరలో ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా బాసరకు చేరుకున్న ప్రభుత్వ సలహాదారు, తదితరులకు కలెక్టర్ అభిలాష అభినవ్ పూల ముక్కలు అందించి స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, ముఖ్యమంత్రి ఆలయంలో పూజలు నిర్వహించే ప్రాంతం, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసే ప్రాంతాలు పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఆలయ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బాసర ఆలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో ఉందని అన్నారు. బాసర తో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆలయాలు అన్ని అభివృద్ధిపరిస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల అరవ తేదీన ముఖ్యమంత్రి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారని చెప్పారు. దేశం నలుమూలల నుంచి బాసరకు ఎంతో మంది భక్తులు వస్తారని, ఆ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా, దర్శనాలు సౌకర్యవంతంగా పూర్తయ్యేలా తగిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అధికారులంతా సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, తహసిల్దార్ పవన్ చంద్ర, నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## యువత గంజాయికి దూరంగా ఉండాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 03: నిర్మల్ రూరల్ సీఐ కృష్ణ యువత ను గంజాయి కి ఉండాలని కోరారు. జిల్లా కేంద్రంలో ని విశ్వనాథ్ పెట్ వైయస్సార్ కాలనీ లో శుక్రవారం గంజాయి వినియోగ కలిగే అనార్థాలపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు ఎస్పీ జానకి షర్మిల గాంజా గస్తీ పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లింబాద్రి సీఐ కృష్ణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## కల్లూరులో హిందూ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 03: నిర్మల్ జిల్లా కుంటాల మండలం కల్లూరు లో ఏప్రిల్ 10 శుక్రవారం నాడు శ్రీనివాస కన్వెన్షన్ హాల్ లో సాయంత్రం నాలుగు గంటలకు సామూహిక హనుమాన్ చాలీసా సా పారాయణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పెంట దశరథ్ హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు లక్ష్మణ్ పటేల్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. నిర్మల్ జిల్లా ముధోల్ నిర్మల్ లో జరగనున్న ఈ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామీజీ ఆశీస్సులు అందనున్నాయి. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన అధ్యక్షులు లక్ష్మణ్ పటేల్ కల్లూరు గ్రామ సర్పంచ్ దశరథ్ గ్రామ యువత హిందూ సమాజ సభ్యులు పాల్గొన్నారు



## భక్తిశ్రద్ధలతోగుడ్ ఫ్రైడే వేడుకలు

నాగార్జునసాగర్ ఏప్రిల్ 3 (వాయిస్ టుడే ) క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు నందికొండ మున్సిపాలిటీలోని పైలాన్ కాలనీ, హిల్ కాలనీ లోని చర్చిలలో ఉదయం నుండి సాయంత్రం వరకు కూడా గుడ్ ఫ్రైడే ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని క్రైస్తవ సోదరులు ఉపవాస దీక్షలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు .ప్రేమ, కరుణ, క్షమ, సహనం, త్యాగం వంటి సద్గుణాలను ప్రబోధించిన దైవ కుమారుడైన ఏసు క్రీస్తు సిలువ మరణం పొందిన రోజు ను పురస్కరించుకుని క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో గుడ్డైడే నిర్వహించుకున్నారు. చర్చిలలో గుడ్ ఫ్రైడే యొక్క ప్రాముఖ్యతను చర్చి ఫాదర్ లు వివరించారు.

## కల్లూరులో హిందూ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ




నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 03: నిర్మల్ జిల్లా కుంటాల మండలం కల్లూరు లో ఏప్రిల్ 10 శుక్రవారం నాడు శ్రీనివాస కన్వెన్షన్ హాల్ లో సాయంత్రం నాలుగు గంటలకు సామూహిక హనుమాన్ చాలీసా సా పారాయణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పెంట దశరథ్ హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు లక్ష్మణ్ పటేల్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. నిర్మల్ జిల్లా ముధోల్ నిర్మల్ లో జరగనున్న ఈ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామీజీ ఆశీస్సులు అందనున్నాయి. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన అధ్యక్షులు లక్ష్మణ్ పటేల్ కల్లూరు గ్రామ సర్పంచ్ దశరథ్ గ్రామ యువత హిందూ సమాజ సభ్యులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతోగుడ్ ఫ్రైడే వేడుకలు

నాగార్జునసాగర్ ఏప్రిల్ 3 (వాయిస్ టుడే ) : క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు నందికొండ మున్సిపాలిటీలోని పైలాన్ కాలనీ, హిల్ కాలనీ లోని చర్చిలలో ఉదయం నుండి సాయంత్రం వరకు కూడా గుడ్ ఫ్రైడే ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని క్రైస్తవ సోదరులు ఉపవాస దీక్షలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు .ప్రేమ, కరుణ, క్షమ, సహనం, త్యాగం వంటి సద్గుణాలను ప్రబోధించిన దైవ కుమారుడైన ఏసు క్రీస్తు సిలువ మరణం పొందిన రోజును పురస్కరించుకుని క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో గుడ్డైడే నిర్వహించుకున్నారు. చర్చిలలో గుడ్ ఫ్రైడే యొక్క ప్రాముఖ్యతను చర్చి ఫాదర్ లు వివరించారు.



## నల్ల మనోహర్ రెడ్డికి ఘన స్వాగత సన్మానం

### ---కౌన్సిలర్ కందునూరి సమత కుమార్

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఏప్రిల్–03 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన నల్ల మనోహర్ రెడ్డిని శుక్రవారం సుల్తానాబాద్ లో శాలువాతో సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ మాట్లాడుతూ వారు భవిష్యత్తులో ప్రజలకు మరింత సేవ చేయాలని రానున్న రోజుల్లో మరిన్ని పదవులు రావాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో సుల్తానాబాద్ మూడో వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్, నల్ల మనోహర్ రెడ్డి అభిమానులతో కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది.

## అంగరంగ వైభవంగా సీతారాముల రథోత్సవం

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలం తాట్లవాయి గ్రామంలో శుక్రవారం సీతారాముల రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అటవీ ప్రాంతంలోని గుట్టపై ఉన్న చారిత్రక రామాలయంలో గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. బ్రాహ్మణోత్తముల వేదమంత్రాల సాక్షిగా శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు, ఆంజనేయ ఉత్సవ విగ్రహాలను భజనలతో ఆలయ నుండి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి రథంపై ఉంచి ఆలయ ప్రాంగణం చుట్టూ తాట్లవాయి రామస్వామి గోవిందా గోవిందా అనుకుంటూ భక్తులు రథాన్ని లాగేందుకు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల మల్లేశం, ఉపసర్పంచ్ మారుపాక నారాయణ, పండితులు శ్యామ్ సుందర్ ఆచార్యులు, రంగా ఆచార్యులు, ధృవచార్యులు, మురళి ఆచార్యులు, మనోహర ఆచార్యులు, మదన్మోహన్ ఆచార్యులు, మాజీ సర్పంచ్ కొసరి మహేష్, పాలకవర్గం రాజోళ్ళ లాహిరి మహిపాల్, చుక్క పెద్దులు యమశ్రీ వేంకటి సురేష్, గంగాధర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## కుంభమేళ తరహాలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తాం బాసర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 03: బాసర :లోకుంభమేళ తరహాలో గోదావరి పుష్కరాల ను నిర్వహిస్తామని ఇప్పటినుండే పనులు ప్రారంభించడం జరుగుతుందని జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈనెల 6న బాసరకు ముఖ్యమంత్రి రానుండడంతో ఏర్పాట్ల విషయమై చర్చించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తో కలిసి ఆయన ప్రెస్ మీట్ లో మాట్లాడారు. బి ఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో బాసర అమ్మవారి ఆలయం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే బాసర మాస్టర్ ప్లాన్ కు 180 కోట్ల రూపాయల నిధులు, ముధోల్ లో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటుకు 200 కోట్ల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. పుష్కరాల వరకు పనులు పూర్తి చేసేలా చర్యలు చేపడతామన్నారు. వెనుకబడిన ఉమ్మడి అదిలాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ దేయమన్నారు. అదేవిధంగా కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సైతం బాసరలో పర్యటించారు.



## నూతన మ్యాట్రిమోనీ సేవల ఆరంభం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా ఏప్రిల్–03 వాయిస్ టుడే : విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన విశ్వకళ్యాణం మ్యాట్రిమోనీ సేవలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఘనంగా ప్రారంభించారు. సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలోని మహమ్మాయి దేవాలయంలో అమ్మవారి బ్రహ్మోత్సవాలు చివరిరోజు జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, స్థానిక ప్రజలు, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ ఆధునిక డిజిటల్ యుగంలో సంప్రదాయాలను కాపాడుతూ, సమాజానికి ఉపయోగపడే విధంగా ఈ మ్యాట్రిమోనీ ప్లాట్‌ఫాం రూపుదిద్దుకుందని తెలిపారు. విశ్వబ్రాహ్మణ యువతకు సరైన జీవితభాగస్వాములను సులభంగా కనుగొనేందుకు ఇది ఒక వేదికగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. డిజిటల్ విధానంలో ప్రారంభమైన విశ్వకళ్యాణం మ్యాట్రిమోనీ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న విశ్వబ్రాహ్మణుల మధ్య అనుసంధానం మరింత బలోపేతం అవుతుందని, సమాజ ఐక్యతకు ఇది దోహదం చేస్తుందని విజయ రమణారావు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం విశ్వబ్రాహ్మణ సమాజంలో కొత్త ఆశలను నింపడంతో పాటు, సాంకేతికతను వినియోగించి సామాజిక సేవలను మరింత విస్తరించే దిశగా ముందడుగుగా నిలిచిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, సుల్తానాబాద్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, నూగిల్ల మల్లయ్య, చిన్నకల్వల, చిన్నబోంకూరు సర్పంచులు ఏరుకోండ స్రవంతి రమేశ్, అబ్బోజు కవిత బ్రహ్మచారి, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కందుకూరి ప్రకాష్ రావు పెద్దన్న, మాట్రిమోనీ నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, విశ్వబ్రాహ్మణ సంఘ వీరాచారి, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఇవాళ రాత్రి నుంచి రెండు రోజులపాటు మీ సేవలు బంద్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 03: కొత్త సాఫ్ట్‌వేర్ అప్‌లోడ్ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాల్లో శుక్రవారం రాత్రి నుంచి అన్ని సేవలు నిలిచిపోనున్నాయి. షెడ్యూల్డ్ మెయింటెనెన్స్ కోసం ఈ తాత్కాలిక అంతరాయం ఏర్పడుతుందని మీసేవ నిర్వాహకులు తెలిపారు. కొత్త సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ కావడానికి 36 గంటల సమయం పట్టనుంది. శనివారం ఆదివారం సెలవులు కావడంతో, మీసేవలు సోమవారం ఉదయం నుంచి అందుబాటులోకి రానున్నాయి. ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని నిర్వాహకులు ప్రజలకు సూచించారు.



## గాజుల రవికుమార్‌కు మాదిగల సంఘం సన్మానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 03: నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన గాజుల రవి కుమార్ ను మాదిగల అంబేద్కర్ సంఘం మాదిగల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగల అంబేద్కర్ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నిగులపల్లి లింగన్న జేఏసీ అధ్యక్షులు దమ్మ మహేష్ అసెంబ్లీ ఇన్చార్జ్ బోధన్ కరి శ్రీనివాస్ దాసరి శివ భోజన్న తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు

హైదరాబాద్
శనివారం 4 ఏప్రిల్ 2026



## అపర భద్రాద్రిలో చంద్ర రథోత్సవానికి ( పెద్ద రథం )సర్వం సిద్ధం...

**ఇల్లందకుంటలో విస్తృత ఏర్పాట్లు – భారీ సంఖ్యలో హాజరుకానున్న భక్తులు**

**ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు**

ఇల్లందకుంట ఏప్రిల్ 3 (వాయిస్ టుడే): ఇల్లందకుంట అపర భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా అత్యంత ముఖ్య ఘట్టం చంద్ర రథోత్సవం ( పెద్ద రథం ) నిర్వహణకు దేవస్థానం కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు, ఆలయ కార్యనిర్వాహణ అధికారి సుధాకర్ కమిటీ సభ్యుల తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భక్తుల కోసం క్యూలైన్లు, ఎండ నుండి రక్షణకు వైట్ పాండాలు, త్రాగునీటి సదుపాయం, ప్రాథమిక వైద్య సేవలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. శుక్రవారం రాత్రి 11 గంటల నుండి శనివారం మధ్యాహ్నం 3 గంటల వరకు స్వామివారు చంద్రరథంపై ఆశీనులై భక్తులకు దర్శనమివ్వనున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 4 గంటల తరువాత ఒగ్గు కళాకారుల ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. తరువాత భక్తుల జయజయధ్వానాల మధ్య పెద్ద రథోత్సవం దేవస్థానం మాడవీధుల గుండా ఘనంగా ఊరేగింపుగా సాగనుంది. ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కరుణాకటాక్షాలు పొందాలని ఆలయ అధికారులు కోరారు. దేవస్థానానికి అన్ని ప్రాంతాల నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గోడిశాల పరమేష్ కిరణ్ చిరంజీవి గోపాల్ కిషన్ ఆలయ అధికారులు మోహన్ సురేందర్, మల్లారెడ్డి గ్రామ ప్రజలు రామ్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## తండ్రే బిడ్డల పాలిట కాలయముడు

**కిరాతక తండ్రి చేతిలో హత్యకు గురైన చిన్నారులు**

**గడ్డి మందు తాగించి బావిలో పడేసి హత్య**



కరీంనగర్, ఏప్రిల్ 03(వాయిస్ టుడే): బిడ్డలు జన్మించినప్పటి నుండి భార్యతో గొడవ పెట్టుకున్న ఆ తండ్రి చివరకు వారిద్దరిని కాటికి పంపిచేశాడు.ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూబ్లీనగర్ కు చెందిన కచ్చు శ్రీశైలం స్థానికంగా ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు.అతని భార్య డెలివరీ కాగా ఇద్దరు కవలలు జన్మించారు. వారికి గీతాన్ శ్రీ,గీతాన్విక అని నామకరణం కూడా చేశారు.అయితే శ్రీశైలంకు పుట్టిన ఇద్దరు కూడా ఆడబిడ్డలేనన్న కారణంతో తరుచూ భార్యతో గొడవ పడుతుండేవాడు.ఈ విషయంలో వారి బంధువులు కూడా జోక్యం చేసుకుని సర్ది చెప్పినట్టుగా తెలుస్తోంది. ఇద్దరు ఆడబిడ్డలే పుట్టారన్న విషయం గురించి శుక్రవారం ఉదయం కూడా భార్యతో తగవులాడాడు.ఆ తరువాత బిడ్డలిద్దరికి గడ్డి మందు తాగించి బావిలో పడేసి హత్య చేశాడు.ఈవిషయాన్ని గమనించిన స్థానికులు శ్రీశైలంను కొట్టి పోలీసులకు అప్పగించారు.బావిలో ఒకరి మృతదేహం దొరకగా మరోకరి కోసం గాలిస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## ఘనంగా దొడ్డి కొమురయ్య 99వ జయంతి వేడుకలు

**నివాళులర్పించిన మేయర్,డిప్యూటీ మేయర్**

కరీంనగర్, ఏప్రిల్ 03 (వాయిస్ టుడే): నగరంలోని విద్యానగర్ బీరప్ప కామన్ వద్ద దొడ్డి కొమురయ్య 99వ జయంతి వేడుకలను బీరప్ప కుర్మ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్, రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి వారు ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను స్మరించుకున్నారు. అనంతరం దొడ్డి కొమురయ్య జయంతి పురస్కరించుకొని మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కర్రె అనిల్ – పద్మ, ఎన్నం ప్రకాష్ – లక్ష్మి ,గాజ శివరాం రమ,వి. నరసింగం,మాజీ కార్పొరేటర్లు, కురుమ సంఘం సభ్యులు,కుల పెద్దలు,యువజన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**– హాజరైన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్**

జమ్మికుంట ఏప్రిల్ 3 (వాయిస్ టుడే): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా జమ్మికుంట ఎం ఆర్ ఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దొడ్డి కొమురయ్య చిత్రపటాని పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ,నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని తెలిపారు. వెట్టి చాకిరీ, దోపిడీలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి అమరుడైన ఆయన సాహసం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు గోపు తిరుపతి,ఎగిత అశోక్,కోరే రవీందర్,కొమురయ్య, కుమార్ పాల్గొన్నారు.

## డంప్ యార్డ్ ప్రతిపాదనకు వ్యతిరేకంగా హుజురాబాద్ బంద్ విజయవంతం



హుజురాబాద్ ఏప్రిల్ 3 (వాయిస్ టుడే): హుజురాబాద్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన బంద్ విజయవంతంగా సాగింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మరియు జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ బంద్‌కు అన్ని వర్గాల ప్రజలు, వ్యాపార వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా మద్దతు తెలపడంతో పట్టణం పూర్తిగా మూతపడింది. బంద్ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నాయకత్వంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించబడింది. అనంతరం ఆయన మాట్లాడుతూ, హుజురాబాద్ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలోని వ్యవసాయ భూములు నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ సమస్యపై రాజకీయాలకు అతీతంగా అందరూ ఒక్కటై పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరింత తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ నెల 7, 8 తేదీలలో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాలో తాను పాల్గొంటానని తెలిపారు. బంద్‌కు సహకరించిన ప్రజలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.



## అమ్మమ్మకు తులాభారం...!

**అందరికీ ఆదర్శంగా మనవళ్లు**

**బర్దిపూర్‌లో ఆసక్తికర సమావేశం బంధువులకు విందు భోజనం**

ఝరాసంగం (వాయిస్ టుడే) : ఈ రోజుల్లో కొంతమంది తమ తల్లిదండ్రులను వృద్ధాశ్రమాల్లో వదిలేస్తున్న ఘటనలు కనిపిస్తున్నాయి. కొన్ని చోట్ల వృద్ధులపై దాడులు జరిగిన సంఘటనలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే, ఇలాంటి పరిస్థితుల్లోనూ పెద్దలను ఎంతో ప్రేమగా చూసుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్న కుటుంబాలు మన సమాజంలో ఉన్నాయనడానికి బర్దిపూర్ గ్రామం ఒక ఉదాహరణగా నిలిచింది. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామానికి చెందిన గోటూరు సుగుణమ్మకు ఆమె కుమార్తెలు అనిత, శివనాగమ్మ, శశికళ, విశాలాక్షి, మనవళ్లు ప్రమోద్ కుమార్, సాయినాథ్, ప్రశాంత్ కుమార్, గోపీకృష్ణ, రితేష్, హారిక, కిరణ్ కుమార్, మనవరాళ్లు ఉమా, మహేశ్వరి కలిసి తమ అమ్మమ్మపై ఉన్న అపార ప్రేమను చాటుతూ నాణేలు, పండ్లు, బెల్లంతో తులాభారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుగుణమ్మ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షిస్తూ గ్రామస్తులకు, బంధువులకు విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా పీఠాధిపతులను, వృద్ధులను ఆహ్వానించి సన్మానించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కుటుంబ విలువలు, పెద్దలపై గౌరవం ఎంత ముఖ్యమో ఈ తులాభారం కార్యక్రమం మరోసారి స్పష్టంగా చాటిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.



## శ్రీ సిద్దేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం

ఝరాసంగం (వాయిస్ టుడే) : ఝరాసంగం మండలం పోట్‌పల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ సిద్దేశ్వర స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం. శుక్రవారం స్వామివారిని ప్రత్యేకంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై.తరుణ్, మాజీ సర్పంచ్ సిద్దన్న ప?ల్, మాణిక్యప్ప, భీం రావు, యస్. గోపాల్, జి. మల్లేశం, శేఖర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అఖండ జ్యోతికి ప్రత్యేక గుర్తింపు



గంభీరావుపేట, ఏప్రిల్ 03 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావు పేట మండల కేంద్రం లోని ప్రాచీన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం లో చాళుక్యుల కాలం నుండి సుమారు 700 సంవత్సరాలుగా నిరంత రాయంగా వెలుగుతున్న అఖండ జ్యోతి (నందా దీపం)కు విశిష్ట గుర్తింపు లభించింది. భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో అరుదైన విశేషంగా నిలిచిన ఈ పవిత్ర జ్యోతి, నిజాం కాలం నుండి నేటి వరకు ఎప్పుడూ ఆరిపోకుండా వెలుగుతుండటం గ్రామ ప్రజల అచంచల భక్తి, సంప్రదాయ పరిరక్షణ, మరియు ఆధ్యాత్మిక నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ జ్యోతి గ్రామానికి ఐశ్వర్యం, సుభిక్షం, ధాన్యసమృద్ధి ప్రసాదిస్తుందని స్థానిక భక్తులు గాఢ విశ్వాసం తో భావిస్తున్నారు.గ్రామస్తులు నిత్యం ఇంధనం సమకూర్చి ఈ పవిత్ర జ్యోతిని కొనసాగిస్తూ రావడం ఒక అరుదైన సామూహిక ఆధ్యాత్మిక సేవగా గుర్తించబడింది. శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈ విశిష్ట అఖండ జ్యోతి పరంపరను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రత్యేక రికార్డుగా గుర్తించింది. ఈ సందర్భంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఫౌండర్ చైర్మన్ డా.చింతపట్ల వేంకటా చారి, డా.టి.వి.అశోక్ కుమార్ తిరునగరి చేతుల మీదుగా ఆలయ ప్రతినిధులకు ప్రత్యేక గుర్తింపు సర్టిఫికేట్ సగర్వంగా ప్రదానం చేశారు. ఈ గుర్తింపు గంభీరావుపేట గ్రామ ఆధ్యాత్మిక వైభవాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత వెలుగులోకి తీసుకు రానుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



## పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డి కొమురయ్య

**రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్.**


**ఐడీఓసీలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు.**

సిరిసిల్ల, ఏప్రిల్ 03 (వాయిస్ టుడే): పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డి కొమురయ్య అని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి వేడుక లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో శుక్రవారం నిర్వహించగా, రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ హాజరై దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి అధికారుల తో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సౌజన్య, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి శరత్, ఎగుట్ల కనకయ్య, నాగం కుమార్, చిమల్ల మల్లేశం,స్తంబ లచ్చయ్య , వేముల నాగరాజు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారును నరేందర్ రెడ్డిని కలిసిన ప్రణవ్

**– డంప్ యార్డ్ ప్రతిపాదన హుజూరాబాద్ నుండి వెనక్కి తీసుకోండి.**

**– వారంలో రెండోసారి ఈ విషయంపై చర్చ..**



హుజురాబాద్ ఏప్రిల్ 3 (వాయిస్ టుడే): హుజూరాబాద్ పట్టణ పరిధిలోని సిర్సపల్లి శివారులో నిర్మించ తలపెట్టిన డంప్ యార్డ్ ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వ సలహాదారు,రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ ని కలిసి దాని వల్ల వచ్చే అనర్థాలను,ఇతర ప్రాంతాలకు తరలిస్తే ప్రజలకు ఎంత ఉపయోగమో వివరించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. ఈ ప్రాంతం వ్యవసాయానికి మూలాధారమని, ప్రజల మనోభావాలు అర్థం చేసుకొని,ఈ వేస్ట్ టు ఎనర్జీ యార్డుతో జనాలతో పాటు,వాటి వ్యర్థాల వల్ల పంట పొలాలకు కూడా ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు. జనావాసాల మధ్య కాకుండా వేరేచోటుకి దీన్ని మార్చాలని కోరారు. ఈ విషయమై ఇప్పటికే వారంలో రెండవ సారి కలిశామని దీనిపై ఎలాంటి ముందుకు వెళ్లొద్దని,సీఎం దృష్టికి ఈ విషయం తెలపాలని కోరారు. ఈ విషయం పై సానుకూలంగా స్పందించిన ఎంపీ ఈ విషయమై చర్చిస్తామని భరోసా కల్పించారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**

# దొడ్డి కొమరయ్య స్ఫూర్తితోనే కవిత వెలుగుమట్లలో పోరాడింది

### నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు భాసిన తొలి అమరుడు మన దొడ్డి కొమురయ్య

### గుంజపడుగు హరిప్రసాద్



కరీంనగర్, ఏప్రిల్ 03(వాయిస్ టుడే): దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా తెలంగాణ జాగృతి జిల్లా శాఖ ఆద్వర్యంలో జిల్లా కార్యాలయంలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటం యొక్క చరిత్ర వినగానే మనకు మొదటగా గుర్తుకు వచ్చేది తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్యనే అని వారు అన్నారు. కడవెండి గ్రామంతో పాటు దాని చుట్టు ఉన్న దాదాపు అరవై గ్రామాల ప్రజల మీద అరోజు ఉన్న భూస్వాములు విసునూర్ దొరలు సాగించిన దోపిడీ,వెట్టిచాకిరికి వ్యతిరేకంగా సమీప గ్రామాల ప్రజలను సమీకరించి బంచాన్ నీ కళ్ళుమొక్కుతా అన్నవారి చేతులకు కర్రలను, బడిశెలను,గునపాలను అందించి విసునూర్ దొరలపైన నిజాం,రజాకార్ల పైన తిరుగుబాటు చేసి వీరోచితంగా పోరాడినాడు దొడ్డి కొమరయ్య.అదే సమయంలోనే గడిల లోపలి నుంచి జనంపైకి పెద్దఎత్తున కాల్పులు జరిపారు. అభీకరమైన పోరులో దొడ్డి కొమరయ్య తోపాటు అయన సోదరుడు దొడ్డి మల్లయ్య,మంగళి కొండయ్యలను తుపాకి తూటాలకు బలై నేలరాలినారు.దొడ్డి కొమరయ్య మంగళి కొండయ్య, దొడ్డి మల్లయ్యల అమరత్వంతో మొదలైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చివరకు హైదరాబాద్ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి తెలంగాణ ఉద్యమ పోరాటానికి బీజం పడింది అయిన స్ఫూర్తితోనే మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని వారు అన్నారు.అనాడు ఉన్న భూస్వాములు అయినా ఈరోజు ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఉన్న మంత్రులది అయినా ఒకటే నీతి అది పేదప్రజల దగ్గర ఉన్న భూమిని లాక్కోవడమే దానికి ఉదాహరణ ఖమ్మం జిల్లా వెలుగుమట్ల అరోజు నిజాంకు వ్యతిరేకంగా దొడ్డి కొమరయ్య పోరడితే ఈరోజు పేదల పక్షాన బడుగు బలహీన వర్గాల పక్షాన కవితక్క పోరాడుతుంది.కవిత నాయకత్వంలో నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావం తరువాత జాగృతి కూడ పేదల పక్షాన పోరాడు, ప్రశ్నించు,పరిష్కారించు అనే సిద్ధాంతంతో తెలంగాణ ప్రజల కోసం పనిచేస్తాం అని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ విభాగం జిల్లా అధ్యక్షుడు అంకం శివరాణి,జిల్లా అధివాసి విభాగం అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు చంటి శ్రీనివాస్,రంగరవేణి లక్ష్మణ్,జంగ అపర్ణ,యండి సల్మ,గాజుల నావ్య, అసియా సుల్తానా,పుసాల పవన్ పాల్గొన్నారు.



## తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్‌గా సముద్రాల లక్ష్మణ్ నియామకం

తిమ్మాపూర్,ఏప్రిల్ 03(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం (1033) కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన సముద్రాల లక్ష్మణ్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు జెబి రావు తెలిపారు.ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.ఉన్నత చదువులు చదువుకున్న లక్ష్మణ్ అంబేద్కర్ భావజాలాన్ని గ్రామాల్లో ప్రచారం చేయడంలో ముందంజలో ఉన్నాడని గుర్తించిన రాష్ట్ర నాయకత్వం ఈ భాద్యతలను అప్పగించినట్లు పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంను అనుసరించి భారత దేశ పరిపాలన జరుతుందని కావున ఎక్కడ కూడా ప్రజలు అసమానతలకు గురికావద్దనే విషయాన్ని ప్రజలకు తెలిసేలా అవగాహన చేయాల్సిన భాద్యత తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులపై ఆదారపడి ఉన్నదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షులు కనకం రాములు అభినందనలు తెలిపారు.



## ఎచ్ పి వి వ్యాక్సిన్ పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్,ఏప్రిల్ 03(వాయిస్ టుడే): 14 ఏళ్లు నిండిన బాలికలు ఎచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా వారికి గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉంటుందని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు.అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తమ్మనవేణి అంజి యాదవ్ ఆధ్వర్యంలో ఎచ్పివి వాక్సిన్ ఉపయోగం తెలుపుతూ రూపొందించిన పోస్టర్ ను మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో వారి చేతులమీదుగా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా అంజి యాదవ్ ఎమ్మెల్యే గంగులను సన్మానించారు.పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి మంచి ప్రచారం కల్పిస్తున్న అల్లు అర్జున్ కు వారి అభిమానులకు అభినందనలు తెలియచేశారు.ముమ్ముందు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కాల్వ మల్లేశం, సింగిల్ విండో మాజీ చైర్మన్ సింగిరెడ్డి సోమిరెడ్డి,ఎనిమిదో డివిజన్ అధ్యక్షులు సల్ల మహేందర్,మిడిదొడ్డి నవీన్ కుమార్,పబ్బతి శ్రీనివాస్ రెడ్డి,బుర్ర చంద్రమౌళి,లంక రవి, ఉదయ్,దొగ్గలి అంజి,చందు,రఘు,రంజిత్, తరుణ్ పాల్గొన్నారు.



## మహనీయుల విగ్రహాల ముసుగులను వెంటనే తొలగించండి

### తిమ్మాపూర్ రాజకీయ,ప్రజాసంఘాల జెఏసి కమిటీ

తిమ్మాపూర్,ఏప్రిల్ 03(వాయిస్ టుడే): మండల కేంద్రంలోని ఆర్ టీ సి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రాం,అంబేద్కర్ విగ్రహలకున్న ముసుగులను వెంటనే తొలగించాలని తిమ్మాపూర్ మండల రాజకీయ,ప్రజాసంఘాల జెఏసి సభ్యులు డిమాండ్ చేశారు.జేఏసీ సభ్యుల సమావేశంలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ గత మూడేళ్లుగా ముసుగులతో ఉండటం వల్ల ప్రజాస్వామ్య వాదులకు చాలా అవమానం జరుగుతుందని అన్నారు. ఈ నెల 5న మాజీ ఉప ప్రధాని స్వర్గీయ జగ్జీవన్ రాం జయంతి సందర్బంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో నిర్వహించే ఉత్సవాలకు మండలంలోని అంబేద్కర్ వాదులు,వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు, బహుజన నాయకులు ప్రతీ ఒక్కరూ హాజరుకావాలని కోరారు.విగ్రహాల ముసుగుల తొలగించే విషయంలో ఒక కార్యాచరణ రూపొందించుకుందామని జెఏసి సభ్యులు మాతంగి శంకర్, సుగుర్తి జగదీశ్వరాచారి, వంతడుపుల సంపత్, కనకం రాములు పేర్కొన్నారు.ఈ సమావేశంలో సముద్రాల లక్ష్మణ్, కొయ్యడ మురళి,హరీష్,ఎల్కపల్లి లక్ష్మణ్,పొన్నాల చిరంజీవి, జె.ప్రణయ్, ఆకుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



## అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రము ప్రారంభము

కరీంనగర్, ఏప్రిల్ 03 (వాయిస్ టుడే): అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 137 ఏ కరీంనగర్ ఆధ్వర్యంలో డాక్టర్స్ వీధిలో చలివేంద్రము ఉమ్మడి జిల్లా కేబినెట్ సెక్రటరీ కటుకూరి సుధాకర్ తన స్వంత ఖర్చులతో ప్రారంభంబించారు.ఈ సందర్భంగా జిల్లా 137 ఏ నూతన కార్యవర్గము ఎన్నుకున్నారు. 2026- 2027 సంవత్సరమునకు జిల్లా గవర్నర్ గా కొంజర్ల మహేష్,డిస్ట్రిక్ట్ వైస్ గవర్న్ గా,సుద్దపల్లి ప్రసాద్,డిస్ట్రిక్ట్ వైస్ గవర్న్ గా ఎం.విద్యాసాగర్ రెడ్డి,డిసి ఎస్ పశీడుగ నాగరాజు,జాయింట్ డిసి ఎస్ కటుకూరి సుధాకర్,డిటీసీ సోమవారపు వెంకన్న,జిల్లా పీఆర్ఓగా పుల్లాల శ్యామ్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత వేగవంతంగా అలయన్స్ క్లబ్ అన్ని దేశాలలో విస్తరించబడుతున్నదని,డాలర్ ని రూపాయిగా మార్చే సత్తా కలిగిన స్వదేశీ ఆర్గనైజేషన్‌గా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.ఏ.శ్రీనివాస్, ఇంజనీర్ కోలా అన్నారెడ్డి,ఈథ కుమారస్వామి, గాలిపెల్లి నాగేశ్వరరావు, సిహెచ్ వెంకటేశ్వర్లు, గీకురు ఆంజనేయులు,అల్లాడి ఆనంద్ కుమార్,టీవీ రావు,బోడ్లా లక్ష్మినారాయణ పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

### రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి.

కరీంనగర్, ఏప్రిల్ 03(వాయిస్ టుడే):ఎప్రిల్ 5న జరుగనున్న భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకొని నగరంలోని ఆర్‌డబి అతిథి గృహంలో చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు,జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం,అడిషనల్ కలెక్టర్,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఆర్.డి.ఓ మహేశ్వర్,పలువురు దళిత నేతలతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఈనెల 5 వ తేదీన కరీంనగర్ సివిల్ హాస్పిటల్ సమీపంలో గల జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అధికారికంగా నిర్వహించనున్న పూజ్య బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలకు జిల్లాలోని దళిత సంఘాల నాయకులు, సభ్యులతో పాటు ప్రతి దళిత బిడ్డ తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.ఉదయం 9గంటల నుండి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యం.పి,మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, రాజకియాలకు అతీతంగా అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధ్యక్షురాలు గంటల రేణుక,సభాధ్యక్షులు క్యాదాసి ప్రభాకర్,దళిత సంఘాల నాయకులు సుద్దాల లక్ష్మణ్,గజ్జెల ఆనంద రావు,గడ్డం నాగరాజు,కొండ స్వరూప, సతీష్ కుమార్,చిలుమల నవీన్ కుమార్, ఎర్రోళ్ల ప్రశాంత్, చామపెల్లి చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ్‌కు కవ్వంపల్లి పరామర్శ



ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన తిమ్మాపూర్ మండలం నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మెన్ బండారిపల్లి లక్ష్మణ్‌ను మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. కరీంనగర్ లోని లక్ష్మణ్ ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే ప్రమాదానికి దారి తీసిన పరిస్థితులు,ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,కంది అశోక్ రెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.



## జమ్మికుంటలో ముందస్తు అరెస్ట్‌ల పర్వం

### మున్సిపల్ చైర్మన్, వైస్ ఛైర్మన్ ను పోలీస్ స్టేషన్ లో నిర్బంధించిన పోలీస్

జమ్మికుంట ఏప్రిల్ 3 (వాయిస్ టుడే): హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి సి ఐ డి విచారణ నేపద్యంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)ని ముందస్తు అరెస్ట్ చేసి జమ్మికుంట పోలీస్ స్టేషన్ కు తరలించారు జమ్మికుంట పోలీస్ లు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి పై సి ఐ డి విచారణకు పిలవడం చాల బాధాకరం, ఈ ప్రభుత్వం మా శాసన సభ్యుడి పై బురదజల్లే ప్రయత్నం చేస్తుంది మేము ఇలాంటివాటికి అదిరేది బెదిరేది లేదు , ఏది ఏమైనా మేము మా శాసన సభ్యులు వెంటే ఉంటామని తెలిపారు. పోలీస్ లు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ తో పాటు వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్స్ ఫిరోజ్, మంద రాజేష్ తదితరులను అరెస్ట్ చేశారు.

## బ్రహ్మోత్సవ వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి గంగుల

కరీంనగర్, ఏప్రిల్ 03(వాయిస్ టుడే): కొత్తపెల్లి మండలం బద్దిపల్లి గ్రామంలోని శ్రీ అలివేల్మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిలివచ్చి స్వామి వారి కృపా కటాక్షాలు పొందాలని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కోరారు.కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను ఆలయ కమిటీ బాధ్యులు వారి నివాసంలో కలిసి బ్రహ్మోత్సవ వేడుకలకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను వారు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈనెల 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బద్దిపల్లి సర్పంచ్ తాండ్ర శ్రీనివాస్,ఆలయ కమిటీ చైర్మన్ పోరెడ్డి నరేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పోలు దాసరి శరత్, కోశాధికారి మిట్ట కమలాకర్,ముఖ్య సలహాదారు ఉప్పు రాజశేఖర్,వైస్ చైర్మన్ తాండ్ర సుధాకర్,మరియు బద్దిపల్లి గ్రామ పాలకవర్గ సభ్యులు, ఆలయ కమిటీ బాధ్యులు.గ్రామస్తులు పాల్గొన్నారు.



Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**